ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 26 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 211 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మా టైం బాగాలేదు. సర్దుకు పోతున్నాం




## గ్రూప్-1కు తగ్గుతున్న పోటీ

- 1:50 నుంచి 1:37కి పడిన నిష్పత్తి..

పరీక్షలు ముగిసేసరికి మరింతమంది గైర్హాజరు

- కొత్త ఉపాధ్యాయులు వచ్చాక చాలా స్కూళ్లలో మిగులు టీచర్ల సమస్య



హైదరాబాద్, అక్టోబరు 25 : గ్రూప్-1 పోస్టులకు పోటీ పడుతున్న అభ్యర్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతోంది. 1:50 నిష్పత్తితో మొదలైన ఈ పోటీ ప్రస్తుతం 1:37 నిష్పత్తికి చేరుకుంది. పరీక్షలు ముగిసే నాటికి ఈ నిష్పత్తి మరింత తగ్గే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.. ఇందులో భాగంగా ప్రస్తుతం మెయిన్స్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 21న ప్రారంభమైన ఈ పరీక్షలు 27వ తేదీతో ముగుస్తాయి. ప్రతి అభ్యర్థి అన్ని పరీక్షలను రాయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పరీక్ష రాయకపోయినా... సదరు అభ్యర్థిని పరిగణనలోకి తీసుకోరు. మొదటి రోజు ఇంగ్లిష్ క్వాలిఫై పరీక్షలను నిర్వహించారు. తర్వాత వరుసగా సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరుగుతున్నాయి.

వివరాలు 2లో...

## పటేల్ తరహాలో
# గాంధీ విగ్రహం




- గుజరాత్‌లోని వల్లభ్‌భాయ్ విగ్రహం స్థాయిలో హైదరాబాద్ బాపూఘాట్‌లో ఏర్పాటు
- గాంధీ ఐడియాలజీ కేంద్రంగా రూపకల్పన
- మూసీ పునరుజ్జీవం, తెలంగాణ అభివృద్ధికి
- బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు తగులుతున్నాయ్
- గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామనే..!
- ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే
- ఆ రెండు పార్టీలకు ప్రతిపక్ష హోదా దక్కదు
- భావోద్వేగ రాజకీయాలు తప్ప..
- పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్
- దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి
- వర్సిటీ బిల్లుపై అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 25 : హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు

వివరాలు 2లో...

# జిల్లాల వారీగా జాబ్ మేళాలు

## రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధిని విస్తృతం చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు

తెలంగాణ కేసరి, హైదరాబాద్, అక్టోబర్ 25

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధిని విస్తృతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నవంబర్ రెండవ వారంలో హుస్నాబాద్‌లో మెగా ఫారిన్ జాబ్ మేళా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి వారి స్కిల్స్ ఆధారంగా ఉద్యోగాలివ్వాలని తనను కలిసిన కంపెనీ ప్రతినిధులకు చెప్పారు.వివిధ దేశాల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేసేలా టాంకాం



## రిటైర్డ్ ఐఏఎస్.. సీనియర్ ఐఏఎస్

- భూ బదలాయింపుల కేసులో 2 పేర్లు తెరపైకి
- 9 గంటల పాటు అమోయ్ కుమార్ విచారణ
- పాత కలెక్టరేట్‌కి తీసుకెళ్లి ప్రశ్నించిన ఈడీ
- త్వరలో మరికొందరికి నోటీసులిచ్చే అవకాశం
- తట్టి అన్నారంలో వెయ్యి కోట్ల భూమికి టెండర్
- అమోయ్ కుమార్‌పై ఈడీకి మరో ఫిర్యాదు



హైదరాబాద్, అక్టోబరు 25 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం భూదాన్ భూముల బదలాయింపు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. కుంభకోణం జరిగినపుడు కలెక్టర్‌గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను శుక్రవారం వరుసగా మూడోరోజు తన కార్యాలయానికి పిలిపించి సుదీర్ఘంగా విచారించింది. విచారణలో భూదాన్ భూముల బదలాయింపు కేసులో రెండు కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ఒకరు ఉన్నతాధికారిగా రిటైర్ అయిన ఐఏఎస్ కాగా, మరొకరు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా ఉన్నారు. దాంతో కేసు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటుందోననే

2లో...

## రాజీనామా చేయకుండా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ విమర్శ



సిరిసిల్ల, హైదరాబాద్, అక్టోబరు 25: జగిత్యాల ఎమ్మెల్యే రాజకీయ వ్యభిచారం చేస్తున్నాడని, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజకీయ వ్యభిచారులేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బీఆర్ఎసకు రాజీనామా చేయలేదని జగిత్యాల ఎమ్మెల్యే చెబుతుంటాడని, మరి గాడిదలు కాయడానికి రేవంత్‌రెడ్డితో కండువా కప్పిచ్చుకున్నావా అని ప్రశ్నించారు. ఒకరికి విడాకులు ఇవ్వకుండా ఇంకొకరిని చేసుకోవడాన్ని వ్యభిచారం అంటారని.. ఒక పార్టీకి రాజీనామా చేయకుండా ఇంకో పార్టీలో చేరితే దానిని రాజకీయ వ్యభిచారం అంటారని అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో ఈఆర్‌సీ.. విద్యుత్ టారిఫపై బహిరంగ విచారణ నిర్వహించింది. దీంట్లో పాల్గొన్న అనంతరం విలేకరుల

# ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి



- టీజీఎస్పీ పోలీస్ కుటుంబాల డిమాండ్
- సచివాలయ ముట్టడికి యత్నం.. ఉద్రిక్తత
- కొండాపూర్, యూసుఫ్‌గూడలో ధర్నా
- టీజీఎస్పీ సర్క్యులర్ తాత్కాలికంగా నిలిపివేత

ఖైరతాబాద్/గచ్చిబౌలి/హైదరాబాద్, అక్టోబరు 25 : తెలంగాణ స్పెషల్ పోలీస(టీజీఎస్పీ) బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్లు 24 గంటల పాటు ఉద్యోగాలంటూ ఇళ్లకు రావడం లేదని.. కనీసం మంచి, చెడుల సమయంలో సైతం సెలవులు ఇవ్వడం లేదని వారి కుటుంబ సభ్యులు వాపోయారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. అందరు కానిస్టేబుళ్లలానే తమ వారు కూడా ఎంపికైనా.. వారిని తక్కువగా చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

2లో...

## భయపడాల్సింది లేదు..

- అనుమతులు పొందిన నిర్మాణాల కూల్చివేత ఉండదు
- హైడ్రా చర్యలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- రియల్టర్లకు అండగా ఉంటాం
- ఫ్యూచర్ సిటీలో భాగమవ్వాలి
- నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభంలో మంత్రి ఉత్తమ్



2లో...

# పటేల్ తరహాలో గాంధీ విగ్రహం!

**హైదరాబాద్, అక్టోబరు 25 :**

హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ ఆరోపించారు. ఈ రాష్ట్రాలకు ప్రధాని మోదీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే.. దక్షిణాది రాష్ట్రాల నుంచే పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నామని, అయినా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువగా ఉంటోందన్నారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పంపించే ప్రతి రూపాయిలో కేవలం 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరప్రదేశ్ నుంచి మాత్రం కేంద్రానికి రూపాయి వెళ్తే.. రూ.7 వస్తున్నాయని, బిహార్‌కు రూ.6వెనక్కి వస్తున్నాయని అన్నారు.

**దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష**

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా.. నిధుల విషయంలో మాత్రం వివక్షే ఎదురవుతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు. గతంలో ఉత్తరాది నుంచి ఎవరైనా ప్రధాని అయితే.. దక్షిణాదికి చెందిన వ్యక్తిని రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని తెలిపారు. మోదీ వచ్చాక ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని ఆరోపించారు. మూడు సార్లు అధికారం చేపట్టి.. దేశ ప్రజల కోసం ఏ సంస్కరణలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను విడగొట్టి,, ప్రభుత్వాలను పడగొట్టేందుకు పనిచేయడం తప్ప.. ప్రధానిగా ప్రజలకు మోదీ పార్టీ చేసిందేమీలేదని ఆరోపించారు. భావోద్వేగ రాజకీయాలతో ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ బయటకు ఎందుకు రావడంలేదు?**

పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్.. పదిసార్లు కూడా సెక్రటేరియట్‌కు రాలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "కేసీఆర్ తనకు తానే స్వాతంత్ర్య సమరయోధుడినని చెప్పుకొంటారు. ఫాంహౌసలో పడుకొంటారు. పదేళ్లలో ఒక్కసారి కూడా సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు? తానొక జమీందార్‌గా, ప్రజలందరూ గులాములుగా కేసీఆర్ భావిస్తుంటారు. అందుకే బయటకు రావడంలేదు" అని రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగురోడ్డు, రేడార్ స్టేషన్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతిని సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే తమ ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయని రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబడతారని అన్నారు. అయినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు.

**నవంబరు నెలాఖరులోగా క్రీడా పాలసీ**

దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా రాష్ట్ర క్రీడా పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం క్రీడాకారులు, నిపుణులతో సంప్రదించడంతోపాటు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని సూచించారు. క్రీడా పాలసీపై శుక్రవారం తన నివాసంలో అ?ధికారులతో సీఎం సమీక్షించారు. మరో పది రోజుల్లోనే క్రీడా పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అ?థారిటీ ఆఫ్ తెలంగాణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించగా.. సీఎం పలు మార్పుచేర్పులను సూచించారు. దక్షిణకొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ వర్సిటీ విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్‌ను తయారుచేయాలని, రెండేళ్లలో నేషనల్‌గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ఒలింపిక్ అసోసియేషన్‌ను సంప్రదించాలని అన్నారు.

తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు ఎన్నుకుంటేనే మేము అధికారంలోకి వచ్చాం. ప్రభుత్వాన్ని పనిచేయనివ్వండి.. మీకు నచ్చకపోతే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే.. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతోనైనా కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలి. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సర్కారును పడగొట్టాలని చూశారు. కానీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే నాకు మద్దతుగా నిలిచారు.

– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# పేదల ఇళ్లు కూల్చడం సిగ్గుచేటు..

**హైదరాబాద్, అక్టోబరు 25:** మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ముందా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మోసపూరిత వైఖరి అని, దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తోందని, ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. పేదల ఇళ్ల కూల్చివేతల నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదన్నారు. పేద ప్రజల ఇళ్లు కూల్చితే తెలంగాణ రణరంగంగా మారుతుందని.. పేద ప్రజలు తిరగబడితే ఏ పోలీసు తూటా అడ్డుకోలేదని హెచ్చరించారు. బాధితులకు మద్దతుగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని.. ఈ పోరులో చర్లపల్లి జైలుకైనా, చంచల్‌గూడ జైలుకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి, వివరాలు సేకరించి ఉద్యమాన్నిఉధృతం చేస్తామని హెచ్చరించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలలు నివాసం ఉండాలంటూ రేవంత్ చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. "మూసీ పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్లలో ఉండేందుకు నేను సిద్ధమే. కనీసం పోలీసు భద్రత మధ్య అయినా సీఎం బాధితుల వద్దకొచ్చి వారి ఆవేదనను తెలుసుకోవాలి" అని పేర్కొన్నారు. మూసీ బాధితులకు అండగా ఇందిరాపార్కు వద్ద బీజేపీ చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి ప్రసంగించారు. మూసీ పునరుజ్జీవం అంటున్న ప్రభుత్వానికి పేదల ఇళ్ల కూల్చివేయడమే లక్ష్యమా? ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న బడా వ్యక్తుల ఫాంహౌజ్‌లను వదలిపెట్టి పేదలపైనే ప్రతాపం చూపిస్తారా? అని మండిపడ్డారు. కేసీఆర్ తరహాలోనే రేవంత్ పాలనా కొనసాగుతోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో పేదలకు కనీస సౌకర్యాలు కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం, రూ.లక్షన్నర కోట్ల అప్పు చేసి మూసీ పునరుజ్జీవం చేస్తుంటం దారుణమని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు, సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని.. అయితే పేదల ఇళ్ల జోలికి వెళ్లొద్దని.. అప్పుడు బీజేపీ కార్యకర్తలు ముందుకొచ్చి సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని ప్రకటించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి అల్లుడి కోసమే రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన పేరిట తతంగం నడుపుతోందని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన వట్టిదేనని, కాంగ్రెస్ అధినేత్రి అల్లుడు గుడిని చూసే పేరుతో మూసీ పరీవాహక ప్రాంతానికొచ్చి కాంట్రాక్టు మాట్లాడుకున్నారని, లక్షన్నర కోట్ల కాంట్రాక్టు ఫిక్సయిపోయిందని, ఆ డబ్బులు ఆయనకు ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికలకు డబ్బులు పంపేందుకూ ఇక్కడ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. లేదంటే.. రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తారనేది సీఎం రేవంత్ చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ పేరిట గతంలో కేసీఆర్ కుటుంబం దోచుకుందని, వారికి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఓ డ్రామా కంపెనీ అని, ఆ పార్టీలో అందరూ ముఖ్యమంత్రులేనని ఎద్దేవా చేశారు. "నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ కేసీఆరే. ఆయనే ఏక్ నిరంజన్‌గా ఉంటే మంత్రులంతా డమ్మీలుగా ఉండేవారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో మంత్రుల్లేరు. అంతా ముఖ్యమంత్రులే" అని విమర్శించారు. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలో చేరిన వాళ్లను రాజకీయ వ్యభిచారులని కేటీఆర్ అంటున్నారని చెబుతూ "మరి.. మీ నాన్న మొదట ఏ పార్టీలో ఉన్నారు? ఇప్పుడు ఏ పార్టీ నడుపుతున్నారు?" అని కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. కేటీఆర్ లీగల్ నోటీసులకు సరైన రీతిలో సమాధానమిస్తానని స్పష్టం చేశారు.

**కేఫ్‌కు నిలోఫర్ అని పేరెందుకు?**

ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో పాల్గొన్న అనంతరం బండి సంజయ్ హిమాయత్‌నగర్‌లోని నిలోఫర్ కేఫ్‌కు వెళ్లారు. సంజయ్ వచ్చారని తెలుసుకున్న ఆ కేఫ్ యజమాని బాబూరావు అక్కడికొచ్చి పరిచయం చేసుకున్నారు. చిట్టిముత్యాలతో తయారు చేసిన సాంబార్ రైస్‌ను రుచి చూడాలని సంజయ్‌ను కోరారు. అయితే కేఫ్‌కు నిలోఫర్ అని పెట్టడానికి కారణమేమిటని ఆయన్ను ప్రశ్నించారు. తాను 1976లో నిలోఫర్ ఆస్పత్రి వద్ద రోజుకు రెండు రూపాయలకు పనిచేసేవాడినని.. తర్వాత అక్కడే టీ, బిస్కెట్లు అమ్మానని..గిరాకీ బాగా ఉండటంతో కేఫ్ పెట్టానని బాబూరావు వివరించారు.

# రిటైర్డ్ ఐఏఎస్.. సీనియర్ ఐఏఎస్

**హైదరాబాద్, అక్టోబరు 25 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం భూదాన్ భూముల బదలాయింపు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. కుంభకోణం జరిగినపుడు కలెక్టర్‌గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను శుక్రవారం వరుసగా మూడోరోజు తన కార్యాలయానికి పిలిపించి సుదీర్ఘంగా విచారించింది. విచారణలో భూదాన్ భూముల బదలాయింపు కేసులో రెండు కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. అందులో ఒకరు ఉన్నతాధికారిగా రిటైర్ అయిన ఐఏఎస్ కాగా, మరొకరు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా ఉన్నారు. దాంతో కేసు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటుందోననే ఆసక్తి నెలకొంది. అమోయ్ కుమార్‌ను శుక్రవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విచారించిన ఈడీ అధికారులు ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కొన్ని ప్రశ్నలకు అమోయ్ నుంచి సరైన సమాధానాలు రాలేదని, కొన్నింటికి తెలియదని, మరి కొన్నింటికి గుర్తులేదని చెప్పినట్లు సమాచారం. రూ.వందల కోట్లు విలువైన భూదాన్ భూములు ఎవరి ప్రమేయంతో, ప్రోద్భలంతో బదలాయించాల్సి వచ్చిందనే అంశంపైనే ఈడీ ప్రధానంగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. అమోయ్‌ను మధ్యలో పాత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌కు తీసుకెళ్లి,నిమిషాల వ్యవధిలోనే తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పి పంపించారు. ఇప్పటి వరకు లభించిన సమాచారం, వివరాల ఆధారంగా ఈ కేసులో ఈడీ మరికొందరికి నోటీసులు పంపించేందుకు రంగం సిద్ధం చేసింది.

**తహసీల్దార్ జ్యోతి ఇచ్చిన వివరాలతో ప్రశ్నలు**

మహేశ్వరం పోలీసులు గత ఏడాది మార్చిలో నమోదు చేసిన కేసు ఆధారంగా మనీ లాండరింగ్ కోణంలో ఈడీ విచారణ చేపట్టింది. ఎఫ్ఐఆర్ నెం.83/2023లో మహేశ్వరం తహసీల్దార్ జ్యోతితో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. వాటి ఆధారంగా మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ జ్యోతితో పాటు మరికొందరిని పిలిపించి ప్రశ్నించింది. వారు చెప్పిన అంశాల ఆధారంగా ప్రత్యేక ప్రశ్నావళి రూపొందించి,అమోయ్‌ను ప్రశ్నించి, సమాధానాలు రాబట్టారు. గతంలో జ్యోతి చెప్పిన అంశాలు, ఇప్పుడు అమోయ్ ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషిస్తున్నారు. అమోయ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో జరిగిన భూ లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తోంది. ఇప్పటికే విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రమేయంపై కొంత స్పష్టత వచ్చినట్లు తెలిసింది. సీనియర్ ఐఏఎస్ ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది.

**అమోయ్‌పై ఫిర్యాదు**

పశు సంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్‌పై ఈడీకి మరో ఫిర్యాదు అందింది. రంగారెడ్డి జిల్లా తట్టిఅన్నారం గ్రామం మధురానగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అమోయ్ కుమార్‌పై ఈడీకి ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 108, 109, 110, 111లో సుమారు రూ.వెయ్యి కోట్ల విలువైన భూముల విషయంలో అక్రమాలు జరిగినట్లు ఈడీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 800 ప్లాట్లు తయారు చేసి, వేర్వేరు వ్యక్తులకు విక్రయించారని ఈ విషయంలో విచారణ జరిపి వాస్తవాలు నిగ్గు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు, ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్ గౌడ్, ఉపాధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు ఈడీకి ఫిర్యాదు చేశారు. 70 ఎకరాల 39 గుంటల భూమి మట్టాదారుడు సత్యనారాయణ రెడ్డి 1982లో 840 ప్లాట్లతో వెంచర్ చేసి విక్రయించాడన్నారు. భూమి ధరలు పెరగడంతో కొందరు ఆక్రమించుకున్నారని, వారితో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హెూదాలో అమోయ్ కుమార్ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఇదే విషయమై న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించామని, ఆయనపై ఈడీ విచారణ కొనసాగుతున్నందున ఇక్కడ కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు.

**29న ఎన్ఐసీ చేతికి ధరణి**

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ప్రస్తుతం టెర్రాసిస్ అనే సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఆ సంస్థతో ఒప్పందం ఈ నెల 29తో ముగుస్తుంది. అదే రోజున ఎన్ఐసీ చేతికి అప్పగించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శుక్రవారం సచివాలయంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ధరణి పోర్టల్ పర్యవేక్షిస్తున్న రెవెన్యూ సిబ్బంది, ఎన్ఐసీ అధికారులు, టెర్రాసిస్ సర్వీస్ ప్రొవైడర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. రికార్డుల నిర్వహణ, అన్ని రకాల క్రెడెన్షియల్స్ అప్పగింతలపై అధికారులు చర్చించారు.

**రూ.2 వేల కోట్లపైనే!**

అమోయ్ చేసిన భూ బదలాయింపుల విలువ రూ.2 వేల కోట్లపైనే ఉంటుందని ఆయన తోటి అధికారుల్లో చర్చ జరుగుతోంది. ఆయన గతంలో పని చేసిన ప్రాంతాల్లో తనతో పనిచేసిన కింది స్థాయి రెవెన్యూ ఉద్యోగులు, ఆయన తర్వాత సదరు జిల్లాలకు కలెక్టర్లుగా పని చేసిన ఐఏఎస్ అధికారులు తమ మెడకు ఏం చుట్టుకుంటుందోనని హడలిపోతున్నారు. మరోపక్క అమోయ్ చేతుల మీదుగా జరిగిన భూబదలాయింపుల మీద ఈడీకి ఫిర్యాదులు అందుతున్నాయి. ఖాజాగూడలో ఓ ప్రముఖ బిల్డర్‌కు 27 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా చేయించడం పైన, శంషాబాద్ దగ్గర సుల్తాన్‌పల్లిలో 40 ఎకరాలు, నార్సింగ్ సమీపంలో పుప్పాలగూడ వద్ద ఓ చెరువును ప్రైవేటు భూమిగా చూపి రియల్టర్ల చేతిలో పెట్టారనే అంశాల మీద ఈడీకి ఫిర్యాదులు అందినట్లు చర్చ జరుగుతోంది. అబ్దుల్లాపూర్‌మెట్‌లో అంధుల పాఠశాలకు చెందిన 30 ఎకరాలను ఓ వ్యక్తి పేరు మీద పట్టా చేశారని, దివ్యాంగులు తిరుగుబాటు చేయడంతో ఆయన తర్వాత కలెక్టర్‌గా వెళ్లిన మరొకరు రద్దు చేశారని ఈడీకి సమాచారం అందింది. గంధంగూడలో ఓ వ్యక్తి పేరుతో 9 ఎకరాల ప్రభుత్వ భూమికి పట్టా ఇచ్చారని, ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో తరువాత రద్దు చేశారనే విషయాలు చర్చకు వచ్చాయి.

# భయపడాల్సింది లేదు..

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు25 :**

హైడ్రా కూల్చివేతలపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ప్రభుత్వ విభాగాల నుంచి అన్ని అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టిన వారు కూల్చివేతల అంశంలో భయపడాల్సిన అవసరమే లేదని భరోసా ఇచ్చారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రియల్టర్లు గతంలో పొందిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయిగా నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో రియల్టర్లు, బిల్డర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నరెడ్కో(నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించి ఆయా సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. ఫ్లాట్లు, ఇళ్లు, విల్లాల క్రయవిక్రయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్‌తోపాటు నిర్మాణ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన కట్టడాలకు కూల్చివేతల భయం లేదని, ఈ అంశంలో ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన వివిధ అనుమతుల జారీ ప్రక్రియను సులభతరం చేస్తామని ప్రకటించారు. నరెడ్కో, క్రెడాయ్, ఇతర రియల్ ఎస్టేట్, నిర్మాణ సంఘాలు కలిసి ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రియల్ ఎస్టేట్ రంగంతో పాటు నిర్మాణదారులు ఏ విషయంలోనైనా ప్రభుత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు ఈ కమిటీ ఉపయోగపడుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పారిశ్రామికవేత్తలు వస్తున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఔటర్ రింగ్ రోడ్ నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని, రీజనల్ రింగ్ రోడ్‌తో పాటు అనుసంధాన రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. మెట్రో విస్తరణ పనులు వేగవంతం చేశామని వెల్లడించారు. మూసీ అభివృద్ధితో నగర రూపురేఖలు మారతాయని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో రియల్టర్లు, బిల్డర్లు భాగస్వామ్యం కావాలని మంత్రి ఉత్తమ్ కోరారు. కాగా, నరెడ్కో జాతీయ అధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ జీడీపీలో నిర్మాణ రంగం వాటా అధికమని తెలిపారు. అందుబాటు ధరల్లో లభించే ఫ్లాట్లకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందించాలని, నిర్మాణ రంగంపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. నరెడ్కో తెలంగాణ అధ్యక్షుడు మేక విజయసాయి మేక మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గిస్తే స్థిరాస్తుల క్రయవిక్రయాలు పెరుగుతాయని సూచించారు. నరెడ్కో ప్రతినిధులు కిరణ్, కాళిదాస్, ఆర్ వెంకటేశ్వరరావు, చలపతిరావు, సునిల్ చంద్రారెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి

**ఖైరతాబాద్/గచ్చిబౌలి/హైదరాబాద్, అక్టోబరు 25 :** తెలంగాణ స్పెషల్ పోలీస(టీజీఎస్పీ) బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుళ్లు 24 గంటల పాటు ఉద్యోగాలంటూ ఇళ్లకు రావడం లేదని.. కనీసం మంచి, చెడుల సమయంలో సైతం సెలవులు ఇవ్వడం లేదని వారి కుటుంబ సభ్యులు వాపోయారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. అందరు కానిస్టేబుళ్లలానే తమ వారు కూడా ఎంపికైనా.. వారిని తక్కువగా చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకచోట ఉద్యోగంలో ఉంచకుండా రాష్ట్రమంతా తిప్పుతూ సెలవులు ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు తెలిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శుక్రవారం సచివాలయ ముట్టడికి యత్నించారు. దీంతో టీజీఎస్పీ సిబ్బంది భార్యలతో పాటు వారి కుటుంబ సభ్యులను మహిళా కానిస్టేబుళ్లు అరెస్టు చేశారు. కానిస్టేబుళ్ల భార్యలు, పసి పిల్లలతో ఆందోళనకు దిగడం, అరెస్టుల సమయంలో చిన్నపిల్లల ఏడుపులు, మహిళల ఆర్తనాదాలతో సచివాలయం ప్రాంతం అట్టుడికిపోయింది. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో 15 రోజులు డ్యూటీలు వేసేవారని, ప్రస్తుతం 26 రోజులు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆరోపించారు. పసి పిల్లలతో ఇంట్లో ఉంటున్నామని, ఇళ్లలో పెద్దలను కూడా చూసుకోవడం లేదని, ఈ ఉద్యోగాల కారణంగా తమ కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పెషల్ పోలీసులకూ ఇతర పోలీసుల్లాగే ఒకే చోట కనీసం ఐదేళ్లు ఉద్యోగం చేసే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఆందోళనకారులను మహిళా కానిస్టేబుళ్లు అయిష్టంగానే అరెస్టు చేశారు. అరెస్టుల సమయంలో కొందరు పోలీసులను పరుగులు పెట్టించారు.

**కొండాపూర్‌లో భారీగా స్తంభించిన ట్రాఫిక్**

రాష్ట్రమంతా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న స్పెషల్ పోలీసుల కుటుంబ సభ్యులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం కొండాపూర్ ప్రధాన రహదారిపై టీజీఎస్పీ 8వ బెటాలియన్ పోలీసుల కుటుంబాల మహిళలు బైఠాయించారు. 'వియ్ వాంట్ ఏక్ పోలీస్' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఒకే నోటిఫికేషన్, ఒకే పరీక్షతో ఉద్యోగాల్లో చేరుతుండగా బెటాలియన్ పోలీసులను మాత్రం కూలీల మాదిరిగా చూస్తున్నారని ఆరోపించారు. వీరి బైఠాయింపుతో కొండాపూర్‌లో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. అలాగే ధర్నా చేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, మహిళలతో సీఐ రాజేశ్ అనుచితంగా ప్రవర్తించాడని, అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన కొండాపూర్ బెటాలియన్ కమాండెంట్ మహిళలతో చర్చించారు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. శుక్రవారం రాత్రి యూసఫగూడ చెక్‌పోస్ట్ వద్ద టీజీఎస్పీ మొదటి బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు రోడ్డుపై నిరసన తెలిపారు.

**టీజీఎస్పీ సర్క్యులర్ తాత్కాలికంగా నిలిపివేత**

టీజీఎస్పీ పునర్విభజనకు సబంధించి జారీ చేసిన సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు బెటాలియన్స్ అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ప్రకటించారు. ఈ నెల 10న జారీ చేసిన సర్క్యులర్‌పై సిబ్బంది కుటుంబ సభ్యులు ఆందోళనలకు దిగారు. ఈ నేపథ్యంలో సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జైన్ తెలిపారు. అన్ని బెటాలియన్లతో దర్బార్‌లు నిర్వహించి సిబ్బంది నుంచి అభిప్రాయాలు సేకరించాలని కమాండెంట్లను ఆదేశించారు. సిబ్బంది నుంచి స్వీకరించిన అభ్యంతరాల్ని తన దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత తగు నిర్ణయం తీసుకుంటామని జైన్ తెలిపారు. సిబ్బంది తమ సమస్యలు నేరుగా తెలిపేందుకు ౖజటఛిచ్చి?టౌజూఃజర్కుుజీజూ.ఛిచిర్ఖు, వాట్సాప్ నంబరు 87126 58531 అందుబాటులో ఉంచామన్నారు. బెటాలియన్ సిబ్బంది ఆందోళనలకు కారణమైన సర్క్యులర్‌ను నిలిపివేసిన డీజీపీ జితేందర్, అదనపు డీజీపీ సంజయ్‌కు పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

**ఖమ్మం, మంచిర్యాలలో ఆర్ఎఫసీలు**

**హైదరాబాద్, అక్టోబరు 25 :** తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ఆధ్వర్యంలో కొత్తగా రెండు రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ(ఆర్ఎఫసీ)లు ఏర్పాటు చేశారు. ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో శుక్రవారం కొత్తగా రెండు ఆర్ఎఫసీ కేంద్రాల్ని అధికారులు ప్రారంభించారు. ఖమ్మంలో భద్రాద్రి, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల పోలీసులకు సేవలందిస్తారు. మంచిర్యాల ఆర్ఎఫసీ నుంచి ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతోపాటు రామగుండం కమిషనరేట్ పోలీసులకు సేవలు అందుతాయని ఎఫ్ఎస్ఎస్ డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు.

# గ్రూప్-1కు తగ్గుతున్న పోటీ

**హైదరాబాద్, అక్టోబరు 25 :** గ్రూప్-1 పోస్టులకు పోటీ పడుతున్న అభ్యర్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతోంది. 1:50 నిష్పత్తితో మొదలైన ఈ పోటీ ప్రస్తుతం 1:37 నిష్పత్తికి చేరుకుంది. పరీక్షలు ముగిసే నాటికి ఈ నిష్పత్తి మరింత తగ్గే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.. ఇందులో భాగంగా ప్రస్తుతం మెయిన్స్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 21న ప్రారంభమైన ఈ పరీక్షలు 27వ తేదీతో ముగుస్తాయి. ప్రతి అభ్యర్థి అన్ని పరీక్షలను రాయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పరీక్ష రాయకపోయినా... సదరు అభ్యర్థిని పరిగణనలోకి తీసుకోరు. మొదటి రోజు ఇంగ్లిష్ క్వాలిఫై పరీక్షలను నిర్వహించారు. తర్వాత వరుసగా సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరుగుతున్నాయి. మొదటి రోజు 74 శాతం ఉన్న అభ్యర్థుల హాజరు శాతం ఈ నెల 25వ తేదీ నాటికి 67.4 శాతానికి పడిపోయింది. ప్రిలిమనరీ పరీక్షలో ప్రతిభ చాటిన అభ్యర్థులను 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షలకు ఎంపిక చేశారు. ఇలా 31,403 మంది అభ్యర్థులను మెయిన్ పరీక్షకు ఎంపిక చేశారు. ఇందులో శుక్రవారం 21,195 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. అంటే.. ఒక్కో పోస్టుకు 37 మంది మాత్రమే మిగిలారు. మరో రెండు రోజుల పాటు పరీక్షలు ఉన్నాయి. ఈ రెండు పరీక్షలకు మరింత మంది గైర్హాజరయ్యే అవకాశం ఉంది. దాంతో ఈ నిష్పత్తి అంటే.... పోస్టులకు పోటీ పడే అభ్యర్థుల సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంటుంది. గ్రూపు-1 మెయిన్ పరీక్షల నిర్వహణలో పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నట్టు పబ్లిక్ సర్వీసు కమిషన్ అధికారులు ప్రకటించారు. ముఖ్యంగా ప్రశ్నపత్రాల విషయంలో అనేక జాగ్రతలను తీసుకుంటున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా పరీక్ష కేంద్రాలకు పంపించే ప్రశ్న పత్రాలను తెరిచే విషయంలో కూడా జాగ్రత్తలను పాటిస్తున్నట్లు వెల్లడించారు.

**మిగులు టీచర్ల సర్దుబాటు**

డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు అందుబాటులోకొచ్చాక చాలా స్కూళ్లల్లో మిగులు (సర్‌ప్లస్) టీచర్ల సమస్య తలెత్తింది. దీనిని పరిష్కరించడానికి వీలుగా తాత్కాలిక సర్దుబాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం శనివారం ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌన్సెలింగ్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో కొత్తగా 10 వేల మంది ఉపాధ్యాయులకు పైగా కొత్తగా అందుబాటులోకొచ్చిన విషయం తెలిసిందే. వీరందరికి ఈ నెల 15వ తేదీన పోస్టింగ్‌లు ఇచ్చారు. ఆయా స్కూళ్లల్లో ఉన్న పోస్టులకు అనుగుణంగా ఈ పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ పోస్టింగ్‌ల జారీ సమయంలో చాలా ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోలేదు. ఫలితంగా పలు స్కూళ్లల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేకున్నా ఎక్కువ మంది ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు జారీ చేశారు. దాంతో అనేక పాఠశాలల్లో సర్‌ప్లస్ టీచర్ల సమస్య తలెత్తింది. ఒక్క సిరిసిల్లా జిల్లాల్లోనే సుమారు 238 మంది ఉపాధ్యాయులను మిగులుగా గుర్తించారు. ఇలా అన్ని జిల్లాలో ఈ సమస్య తలెత్తింది. దీనిని నివారించడానికి ఈ మిగులు ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు పంపించాలని భావిస్తున్నారు. తాత్కాలిక సర్దుబాటు పేరుతో శనివారం ఉత్తర్వులను ఇవ్వడానికి అన్ని జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లను చేశారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలకు ఈ మిగులు ఉపాధ్యాయులను పంపించే అవకాశం ఉంది. కాగా కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుల జాయినింగ్ తేదీని ఈ నెల 10గా పరిగణించాలని యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావా రవి కోరారు. ఈ మేరకు ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్రంలోని మండల విద్యా అధికారుల (ఎంఈవో)కు ఈ నెల 29వ తేదీన ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# నేడు క్యాబినెట్ భేటీ..

**హైదరాబాద్, అక్టోబరు 25 :** రాష్ట్ర మంత్రి మండలి శనివారం సచివాలయంలో సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సాయంత్రం 4గంటలకు జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా రైతుభరోసా పథకం అమలు, అందుకు సంబం?ధించిన అంశాలతోపాటు రైతుబీమా పైనా చర్చించనున్నారు. కాగా, ధాన్యం కొనుగోలు పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీ ఇప్పటికే ఒక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదికలో పొందుపరిచిన అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏల విషయంలోనూ సర్కారు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. క్యాబినెట్ భేటీలో ఈ అంశాన్ని చర్చించి ప్రకటన చేసే అవకాశాలున్నాయి. ఇక కొత్త జిల్లాలకు ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపు, స్థానికత వివాదానికి సంబంధించిన 317జీవోపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీ.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీనిపైనా మంత్రిమండలి నిర్ణయం తీసుకోనుంది.

**కొత్త ఆర్వోఆర్ అమలుకు ఆర్డినెన్స్‌పై చర్చ!**

ధరణి, నూతన ఆర్వోఆర్ చట్టంపైనా మంత్రివర్గం సమావేశంలో చర్చించనున్నట్టు తెలిసింది. నూతన ఆర్వోఆర్ ముసాయిదాకు సంబంధించి ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయింది. దీనిని అమలు చేసేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలా? అనేదానిపై క్యాబినెట్‌లో చర్చించనున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన 'ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్'ను మళ్లీ తీసుకొచ్చేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నం చేస్తోంది. ఆ చ ట్టానికి మరిన్ని అ?ధికారాలు కల్పించే అంశంపైనా చర్చించే అవకాశం ఉంది. దీంతోపాటు గ్రామస్థాయి రెవెన్యూ యంత్రాంగాన్ని తీసుకునే అంశం, ఉద్యోగుల విధివిధానాలు కూడా చర్చకు రావచ్చని తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు కోసం నిర్వహించదలచిన 'కులగణన' అంశం కూడా ప్రస్తానకు రానుంది. క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు, క్రీడా పాలసీపైనా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు కోసం గ్రామాలవారీగా ఇందిరమ్మ కమిటీలను నియమించాలని ప్రభుత్వం జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో కమిటీలు ఎన్ని ఏర్పాటయ్యాయి, పథకం అమలు, ఈ పథకాన్ని ప్రధానమంత్రి ఆవాస యోజనకు అనుసంధానం చేసే అంశంతోపాటు, రాజీవ్ స్వగృహ, గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్లపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును అత్యుత్తమ విధానాల్లో ప్రారంభించేందుకు తీసుకునే చర్యలపైనా చర్చించనున్నారు. 'హైడ్రా' అంశం కూడా చర్చకు రానుంది. మామునూరు, ఇతర ఎయిర్‌పోర్టుల నిర్మాణాలకు ఉన్న సాధ్యాసాధ్యాలపైనా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

## బాధిత కుటుంబానికి

## అండగా నిలిచిన బాల్య మిత్రులు



**కొడకండ్ల,అక్టోబర్25(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వహిస్తు గౌస్ ఇటీవల అకాల మరణం పొందడం తో 1992-93 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి విద్యార్థులు గౌస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ. లు 75,000 ఇవ్వడం జరిగింది. అనంతరం గౌస్ మిత్రులు మాట్లాడుతూ ఏ ఆపద వచ్చిన గౌస్ కుటుంబ సభ్యులకు అండగా ఎల్లవేళలా మేముంటామని అన్నారు.

## నవంబర్ 1న స్థానిక సంస్థల్లో వెనుక బాటుతనం పై ప్రజాభిప్రాయ సేకరణ

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -25 అక్షరం న్యూస్**





నవంబర్ 1న స్థానిక సంస్థల్లో వెనుక బాటుతనం పై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం ప్రభావాన్ని సమకాలిన, సున్నమైన అనుభ పూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 1 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియ హల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు కుల సంఘాలు, సంచార జాతుల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను, అభ్యర్థనలను రాతపూర్వకంగా వెరిఫికేషన్ అఫ్ డేవిడ్ తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ గారికి సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాలనీవాసుల నీటి సమస్యను తీర్చండి

### - జిఎం కు వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 25 అక్షరం న్యూస్:**
పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోనీ సెంటినరీ కాలనీవాసుల నీటి, సానిటర్ సమస్య త్వరగా పరిష్కరించి నీటి ఎద్దటి లేకుండా చేయాలని శుక్రవారం పన్నూరు తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి ఆర్జి-3 జి యం ఎన్ సుధాకర్ రావు కి వినతిపత్రం అందజేయడం జరిగింది.సెంటినరీకాలనీ క్వార్టర్సులలో సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా మహిళలు ఎదురుకుంటున్న సమస్యలు వివరించారు. రెండు నుండి మూడు రోజులకు ఒకసారి పంపులు వస్తున్నాయని అవి కూడా 20 నిముషాలు మాత్రమే వస్తున్నందు అందువలన నిత్యావసర పరిస్థితులలో నీళ్లు సరిపోక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రతిరోజు పంపులు వచ్చేలా మరియు నూతన చేతి పంపులు ఏర్పరిచేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇప్పించగలరని కోరారు.అలాగే కాలువలు మోరీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయక దుర్గంధంతో నిండి ఉన్నాయని వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేలా సంబంధిత అధికారులతో చెప్పి చేయించాలని తెలిపారు . %ూ%2 క్వార్టర్లకు పెయింటింగ్ వేయక చాలా సంవత్సరాలు కావస్తున్నదని మరియు మోరీలలో బాటమ్ ఫ్లోరింగ్ చెడిపోయినాయని మోరీల సైడ్ గోడలు కూలిపోయినయని ఇందువలన పాములు వాటిలో నివసిస్తున్నాయని మాకు కాలనీవాసులు అంతా కూడా వారి సమస్యలను విన్నవించుకోవడం జరిగింది. కావున ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పంపులను ప్రతిరోజు వచ్చేలా చర్యలు తీసుకోగలరని, సానిటేషన్ సంబంధిత అధికారులతో చర్చించి కూలిపోయిన మోరీలను పునర్నిర్మాణం చేయించగలరని అన్నారు. క్వార్టర్లకు సున్నం వేయక చాలా సంవత్సరాలు కావస్తున్నది కావున క్వార్టర్లకు సున్నవించాలని ఆమె కోరారు.

## కల్వచర్లలో డీఎల్పీఓ పర్యటన



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 25 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వాహన సరిగ్గా ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని కంపోస్ట్ ఎరువు కొరకు నిర్మించిన సెగ్రేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. నవంబర్ నెల ఆఖరిలోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు.

# 4.03 లక్షల మెట్రిక్ టన్నుల వరి దాన్యం కొనుగోలు లక్ష్యం

**.. జిల్లాలో 334 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**... అందుబాటులో అవసరమైన గన్ని సంచులు**
**.... ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలు సిద్ధం**
**.... కొనుగోలు చేసిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ**
**... పౌరసరపారుల శాఖ డిఎం ముప్పిడి శ్రీకాంత్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 25 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 4.03 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పెద్దపల్లి జిల్లా పౌరసరఫరాల శాఖ డిఎం ముప్పిడి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ వారి ధాన్యం కొనుగోలు సంబంధించి ఏర్పాట్లపై పౌరసరఫరాల శాఖ డిఎం ముప్పిడి శ్రీకాంత్ అక్షరం ప్రతినిధితో శుక్రవారం ప్రత్యేకంగా మాట్లాడారు.పెద్దపల్లి జిల్లాలో 84 ఐకెపి, 250 వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొత్తం 334 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. కోతులు ప్రారంభమైన నేపథ్యంలో పలుచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఏ గ్రేడ్ రకం చింతల వారి ధాన్యానికి 2320 రూపాయలు, కామన్ రకం క్వింటల్ వరి ధాన్యానికి 2300 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులు తమ ధాన్యం విక్రయించాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వేరువేరు కాంటాలు ఈ ఏడాది సన్న రకం వారి ధాన్యం సేకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న నేపథ్యంలో వరదాన్ని కేంద్రాలలో వేరువేరు కాంటాలు ఏర్పాటు చేసి మిల్లింగ్ కోసం మిల్లులకు తరలిస్తున్నట్టు పౌరసరపారుల శాఖ డిఎం శ్రీకాంత్ తెలిపారు. దొడ్డు రకం వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఉంటుందని అలాగే సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అదనంగా 500 రూపాయల బోనస్ కలిపి చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఆరబోసి మాచరింగ్ వచ్చిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి తూకం వేయించాలని రైతులకు సూచించారు. ఇప్పటికే అవసరమైన గన్ని సంచులు కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచామని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన వివరించారు. అలాగే అవసరమైన టార్పాలిన్ కవర్లు కూడా కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. తూకం అయిన వెంటనే లారీల ద్వారా మిల్లలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు.రైతుల కోసం కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.జిల్లాలో 72 రా రైస్ మిల్లు 149 బైల్డ్ రైస్ మిల్లు ఉండగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 19 రా రైస్ మిల్లును 113 బాయిల్డ్ రైస్ మిల్లులను వరి ధాన్యం సీఎంఆర్ కోసం ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే ఎప్పటికప్పుడు సంబంధిత నిర్వాహకులతో పాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల పలు రకాల ఆర్ట్ ఎగ్జిబిషన్



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 25 అక్షరం న్యూస్**
అంతర్జాతీయ చిత్ర కళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్ ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రారంభించారు ఈ ఎగ్జిబిషన్ లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా గీసిన పలు రకాల డ్రాయింగ్స్ పెయింటింగ్స్ దేవతా మూర్తుల చిత్రాలు సైన్స్ సంబంధిత చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ముఖ్యంగా కాళోజీ చిత్రం అర్ధనారీశ్వరుని చిత్రం రైతు గుండె మిక్కీ మౌస్ తదితర చిత్రాలు ఆకట్టుకున్నాయి విద్యార్థినీ విద్యార్థులు పోషకులు ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ ని సందర్శించి పిల్లల్లో దాగిన చిత్రకళా నైపుణ్యాన్ని కొనియాడారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక కళ అంతర్గతంగా దాగి ఉంటుందనీ దానిని బాల్యంలోనే గుర్తించి వారికి ఆయా కళల్లో శిక్షణ ఇప్పించినట్లయితే వారు భవిష్యత్ లో గొప్ప పేరు సాధించే అవకాశం ఉందన్నారు అందుకనే నేడు అంతర్జాతీయ చిత్ర కళా దినోత్సవం అనే ప్రత్యేక సందర్భాన్ని అవకాశంగా తీసుకొని పిల్లలలో అంతర్గతంగా దాగి ఉన్న చిత్ర కళా నైపుణ్యాలను అందరికీ తెలిసేలా ప్రదర్శించాలనే ఆలోచనతో ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మేము ఊహించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో పిల్లలు తమ తమ చిత్రాలను తీసుకొని రావడం ఆనందం కలిగించిందని చిన్న వయసులోనే అద్భుతమైన చిత్రాలను గీసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు మా పాఠశాల యాజమాన్యం ఎప్పుడు కూడా కేవలం విద్యార్థుల యొక్క చదువు పైనే శ్రద్ధ పెట్టకుండా వారిలో దాగిన ఇలాంటి నైపుణ్యాలను మెరుగుపరిచే కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**కొడకండ్ల,అక్టోబర్ 25(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండలంలోని మొండ్రాయి,నర్సింగాపురం గ్రామాల్లో శుక్రవారం రోజున ఐకెపి సెంటర్లను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీనికోసం 25 వేల కోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు విక్రయించిన వడ్లకు రెండు మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలలోనే18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు అదేవిధంగా మరో 3,4 నెలలలో మరో 12 వేల కోట్ల రుణాలు మాఫీ చేయనునట్లు తెలిపారు.రైతు రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వ రేషన్ షాప్ ల ద్వారా ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు,సన్న బియ్యం త్వరలో ఇస్తామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా అవకతవకలు జరిగిన వెంటనే నా దృష్టికి తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు,ప్రభుత్వ అధికారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, మహిళలు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నను మోసం చేస్తే సహించేది లేదు ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్)**
రైతులను వరి ధాన్యం విషయంలో ఎవరు మోసం చేసిన సహించేది లేదని రైతన్నల మొఖంలో చిరునవ్వు చూడడమే మా లక్ష్యంఅని సన్న రకం వడ్లకు కింటాలుకు 500 బోనస్ ఇవ్వడమే మా లక్ష్యం అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో శుక్రవారం సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు పలు సూచనలు చేశారు రైతులను మోసం చేస్తే ఎవరిని సహించేది లేదని రైతు కలలో ఆనందం నింపడమే మన లక్ష్యమని ధాన్యం కొనుగోలు విషయంలో 41 కిలోల మాత్రమే కాంట పెట్టాలని అంతకంటే ఒక గింజ కూడా ఎక్కువ పెట్టిన ఊరుకునే ప్రసక్తే లేదనిమీ విజ్ఞన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతల అనే పదానికి తావు ఇవ్వమని స్పష్టం చేశారు. సీజన్లో కొనుగోలు కేంద్రాలలో తాలు తరుగు పేరుతో ఎక్కడైనా కటింగ్ చేస్తే రైతులు తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రానికి వస్తానని రైతులకు హామీ ఇచ్చారు. సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు ?500 /- రూపాయల బోనస్ చెల్లిస్తామని రైతులు ఎలాంటి సందేహాలకు పాల్పడవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం పాటు పడుతుందన్నారు. రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన ఉప్పెక్షించేది లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా రైతుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు..ఈ కార్యక్రమంలో పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మరియు తహసీల్దార్లు బి యాకన్న , ఎంపీడీవో జి తిరుపతి ,ఏపిఎం లతా మంగేశ్వరి సహకార బ్యాంకు సీఈఓ, అంజిరెడ్డి నాయకులు గోపు నారాయణ రెడ్డి,ఎదవెల్లి జైపాల్ రెడ్డి, ఆకుల మహేందర్,బైరి రవి గౌడ్, సమా శంకర్ , పిట్టల రవి, గుండేటి ఐలయ్య, సంతోష్, దొడ్డే శంకర్ విజేందర్ రెడ్డి మధు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 25 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చి పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై చందన్ కుమార్ ని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కదార కళాధర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సదా శివ్ జిల్లా సభ్యులు బొకూరి పోశం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## మీసేవ సంఘ ఫెడరేషన్ పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 25 అక్షరం న్యూస్**
రాష్ట్ర మీసేవ సంఘం పిలుపు మేరకు శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా మీసేవ సంఘం నవంబర్ 4 వ తారీఖు రోజున ఆర్టీసి భవన్ లో రాష్ట్ర మీసేవ సంఘం సమావేశం ఏర్పాటుకు చేలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజకుమార్ మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ సొల్లూరి రాజేందర్ నాగుల మల్లేష్ బంక భూమేష్ తిరుపతి సత్యనారాయణ అజయ్ రామగిరి రాజు రామకృష్ణ మొబిన్ ఖలీల్ ఖదీర్ నవీన్ సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ అవగాహన ర్యాలీ




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 25 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్-2024 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ జి.శంకర్ శ్రేయ ఒకేషనల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులచే జిల్లా ఆస్పత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షహబుద్దిన్ క్వాలిటీ కంట్రోల్ బాధ్యులు అనిల్ ఎన్ సిడి కౌన్సిలర్ సదన్ కుమార్ ఫార్మసిస్ట్ విజయ్ ప్రభాకర్ నరేందర్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమం



**నల్గొండ /అడవిదేవులపల్లి/ అక్టోబర్ 25/ అక్షరం టౌన్ న్యూస్ :**
గ్రామ మంచినీటి సహాయకులకు త్రాగునీటి యొక్క ప్రాముఖ్యత కలుషిత నీరు త్రాగుటవలన మనకు సంభవించే ఆరోగ్య సమస్యల మీద శిక్షణ ఇవ్వటం జరిగింది.అదే విధంగా త్రాగునీరు కలుషితం కాకుండా, తీసుకోవలసిన జాగ్రత్తలు, క్లోరినేషన్ చేసే విధానము గురించి త్రాగునీటిని నాణ్యత పరీక్షల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ ఎం.వెంకటరెడ్డి, మిషన్ భగీరథ డిఈఈ ఎండి. మొజాయుద్దీన్ అన్వర్,మండల ఏఈ వి.చిన్ని నాయక్, వై.ఏఈఈ సుస్మిత,ఏఈఈ ఎస్. సింధు,ఏఈఈ ఆర్.దినేశ్ కుమార్,నీటి నాణ్యత పరీక్ష కేంద్ర సిబ్బంది జి.క్రాంతి కుమార్,జి మధు,వై శ్రీనివాస్,మిషన్ భగీరథ హెల్పర్స్ గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి

- రెండు రోజుల్లో కొత్త కంపెనీలో చేరాల్సిన యువకుడు వంశీలి
- ఫ్రెండ్ తో బైక్ పై వెళ్తుండగా ప్రమాదంలి
- అక్కడికక్కడే మృతి చెందిన వంశీలి
- పుట్టెడు దుఃఖంలో కూడా కొడుకు నేత్రాలను దానం చేసిన తల్లిదండ్రులు
- అభినందించిన లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



**జ్యోతి నగర్ అక్టోబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సిరిపురం వంశీ (27) అనే యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్, గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా తల్లిదండ్రులు.. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి, కొడుకు నేత్రాలను దానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. వివరాల్లోకి వెలితే...



సింగరేణి సంస్థ ఓసీపీ-3లో జనరల్ మజ్దూర్, సీనియర్ కళాకారుడు సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు స్థానిక తిరుమల నగర్ లో ఇద్దరు కుమారులతో కలిసి నివాసం ఉంటున్నారు. వీరి పెద్ద కుమారుడు వంశీ, హైదరాబాద్ లో ఓ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ప్యాకేజీ ఎక్కువగా ఇచ్చే మరో కంపెనీలో వంశీకి ఉద్యోగం వచ్చింది. రెండు రోజుల్లో కొత్త కంపెనీ లో చేరాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఫ్రెండ్స్ ను కలుసుకోవడానికి బయటకు వెళ్లిన వంశీ, గురువారం రాత్రి ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమి నగర్ లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, మృతి చెందాడని వైద్యులు వెల్లడించారు. వంశీ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు, సోదరుడు సూర్య గుండెలవిసేలా రోధించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు, రామగుండం లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో మృతుడు వంశీ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ సతీశ్ కుమార్ ద్వారా నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. నేత్రాదాన కార్యక్రమంలో రామగుండం కళాకారుల సంక్షేమం సంఘం అధ్యక్షుడు మేజిక్ రాజా, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చంద్రపాల్ పాల్గొన్నారు.కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు, కొడుకు నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడానికి ముందుకు రావడం పట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కార్యదర్శి ఎల్లప్ప, ఆర్ఎంపి రమేష్, మృతుని బంధువు శ్రీకాంత్, కళాకారులు బోడకుంట వెంకట్రాజం, గద్దల శశిభూషన్ తదితరులు అభినందించారు. కాగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్ తదితరులు ఆసుపత్రి వద్దకు వచ్చి సిరిపురం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు...బాగుంది**
**భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉంది**
**సమాజం అంటే సంపద కాదు.. సమాజం అంటే సంస్కృతి రాష్ట్ర గవర్నర్ : జిష్ణు దేవ్ వర్మ**
**జిల్లా ఐడిఓసి లో సమావేశం... ముగిసిన రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటన**








**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.25/ అక్షరం కలెక్టరేట్ న్యూస్**
అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా అయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలతో ముఖాముఖిలో పాల్గొన్నారు.మోదట జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ , ఎస్పీ రోహిత్ రాజ్ ఘన స్వాగతం పలికారు.అనంతరం జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశలో హాజరయ్యారు.స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదు... ఇదొక ఉద్యమం.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు తెలియజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత, 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు అలాగే ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు, గిరిజన మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన, వంటకాలలో గుర్తించానన పేర్కొన్నారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలు, గిరిజన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు .దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 90.06 శాతం గిరిజన సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థులు పదో తరగతిలో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు.2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలి.. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నదులు, అటవీ సంపద, బిపిఎల్, కెటిపిఎస్, జెన్కో, భారత్ జల నీటి శుద్ధి కర్మాగారం, సింగరేణి గనులు ఉన్నాయని, నిరుద్యోగులైన అన్ని వర్గాల యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జీవనోపాధి పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాచలం, పర్ణశాల లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాల పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని, విద్య, ఆరోగ్యం, కల్చరల్ , వ్యవసాయం ఉపాధి అవకాశాలలో జిల్లాకి జిల్లాకి మధ్య పోటీ తత్వం ఉంటే అభివృద్ధి అనేది తప్పనిసరిగా సాధ్యమవుతుందని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసిస్తున్న మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజన విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతులే కాకుండా ఇతర రైతులు కలానుగుణంగా పంటలు పండించుకొని వృద్ధి లోకి రావాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారులు ముఖ్యంగా గిరిజన గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలు విద్యా ,వైద్యం ,వ్యవసాయం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వైద్యశాలలు బాగా పనిచేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సక్రమంగా నడిచే విధంగా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధి గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించిన విధానము చాలా బాగుందని ఆయన అన్నారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు. డాక్టర్ ప్రభు డేనియల్ రచయిత, సీతా ప్రసాద్ క్లాసికల్ డాన్సర్, వెంకటయ్య ఔషధ మొక్కల పెంపకం, కొండా విజయ్ కుమార్ సినిమా దర్శకుడు, ఎన్ రాజశేఖర్ ఉత్తమ తోట యజమాని, పశువుల అంజన కుమార్ ఆర్టిస్ట్, ఉయ్కే వెంకటలక్ష్మి శానిటరీ నాప్కిన్ మరియు మిల్లెట్ తయారీ తయారీ యజమాని, మోడం వంశీ పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్, ఏ శంకర్ గాయకుడు, వి కొండలరావు గాయకుడు, డాక్టర్ బుచ్చయ్య గాయకుడు, టి.శ్రీ తేజ నేషనల్ అథ్లెటిక్ బ్రౌన్స్ మెడల్, బట్టు శ్వేత వెయిట్ లిఫ్టింగ్, శ్రీరామ్ శెట్టి కాంతారావు పద్య రచయిత, ఆంగోతి శ్రీనివాసరావు పద్య రచయిత, పి రోశయ్య చౌదరి గాయకుడు, వెంగళ భాస్కర్ పాటల రచయిత, బి రిత్విక శ్రీ బ్యాట్మెంటన్ క్రీడాకారిణి, ఎస్ సీత రచయిత మరియు కవి, స్నేహ జానపద గాయని, ఎస్ ప్రభాకర చార్యులు రచయిత మరియు కవి, కే దుర్గా చారి రచయిత మరియు కవి, తురిమెళ్ళ కళ్యాణి రచయిత మరియు కవి, ఎస్ కృష్ణమూర్తి రచయిత, నాగరాజశేఖర్ రచయిత, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కవులు రచయితలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకటేష్ శ్యామ్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, మరియు జిల్లా అధికారులు ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు విజయలక్ష్మి వెంకటేశ్వర్లు

ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 25 అక్షరం న్యూస్:**

మహిళలు అన్ని రంగాలలో రాణించి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, బ్యూటిషియన్ మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు, శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. కావున ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సినియర్ పర్సనల్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, సేవా సమితి సమన్వయ కర్త బి.రాయమల్లు, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతం చేసిన అధికారులందరిని అభినందించిన కలెక్టర్




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ అక్టోబర్.25/ అక్షరం కలెక్టరేట్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజుల పర్యటన విజయవంతం అవ్వడానికి కృషిచేసిన జిల్లా అధికారులకు, ఐటీడీఏ అధికారులకు అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నఐడిఓసి కార్యాలయంలో గవర్నర్ సమావేశం అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు, అవార్డుగ్రహీతలతో కలిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ 24 మరియు 25 తేదీలలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రెండు రోజుల పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో పాటు పర్యటన విజయవంతం అవ్వడానికి ఎంతో కృషి చేశారని, ఆయన తెలుపుతూ పర్యటన విజయవంతం అవ్వడంలో పాలుపంచుకున్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఐటీడీఏ సిబ్బంది, స్వయం సహాయక మహిళా బృందాలకు, గిరిజన మహిళలకు, పోలీస్ శాఖ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.


# ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్)**

గ్రామాల రహదారుల నిర్మాణం దాత ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు శుక్రవారం ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్తున్న శాసనసభ్యులు చింతకుంట విజయరామాణ రావు ని ఆఫీ శాలువాతో సన్మానించిన. హరిపురం గ్రామవాసులు ఈ సందర్భంగా హరిపురం-కనగర్తి గ్రామాల మధ్య బిటి రోడ్ నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు గ్రామ ప్రజలుఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు సంఘం అధ్యక్షులు జైపాల్ రెడ్డి , పిట్టల రవి కుమార్కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ ,నాయకులు బైరి రవి , ఢిల్లీ శంకర్ , గుండేటి మధు , అమ్ముల బిక్షపతి ,గాజుల శివశంకర్ , అసరి ఎర్రయ్య ,మద్దెల గట్టుయాదవ్ , బొమ్మ మహేష్ , గుండేటి మహేందర్ , కిష్టస్వామి , గంట రమేష్ , శంకరయ్య , రాజయ్య , శ్రీకాంత్ , లక్ష్మారెడ్డి తదితరులు పాలుగోన్నారు..

# ఈ నెల 28,29,30 తేదీన జరగనున్న కబడ్డీ పోటీలకు ఆహ్వానం పలికిన పి.ఎస్.ఆర్ సభ్యులు





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్**

గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా పిఎస్ఆర్ ట్రస్ట్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హాజరవ్వాలని కొత్తగూడెం నియోజకవర్గంలోని మస్జీద్ కమిటీ మత పెద్దలను పీ.ఎస్.ఆర్ సభ్యులు ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీడీపీఎస్ సలీం, మైనార్టీ మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్, గోరేబాబు, అసెంబ్లీ ప్రెసిడెంట్ గౌస్ , టౌన్ ప్రెసిడెంట్ జానీ ,టౌన్ జనరల్ సెక్రటరీ కమార్ , మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

రైతాంగ సమస్యలపై 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

రుణమాఫీ, రైతు భరోసాపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి: ముత్యాల విశ్వనాథం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్:**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ తెలిపారు. ఏఐకెఎస్ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు తీసుకున్న పంటరుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా సరైన చర్యలు తీసుకోకుండా కాలాయాపన చేస్తోందని ఆరోపించారు. రైతుబంధు స్థానంలో ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ఊసేలేకుండా పోయిందన్నారు. ధరణి సైటులో లోపాలున్నాయని ధరణి రద్దు చేసి కొత్త రెవిన్యూ చట్టం తీసుకువస్తామని చెపుతున్న ప్రభుత్వం నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐకెఎస్ చేపడుతున్న కలెక్టరేట్ ముట్టడికి రైతాంగ తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, సలిగంటి శ్రీనివాస్, గుగులోత్ రామచందర్, నరాటి రమేష్, సపావత్ రవి, యాస రోశయ్య, సీతారామరెడ్డి, పద్దం విజయలక్ష్మి, పాండవులు బిక్షం, వాడే లక్ష్మి, కోటి నాగేశ్వరరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం మాదిరిగానే పోలీసులపై కొనసాగుతున్న నిర్లక్ష్యం..

పోలీసులకు రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/అక్టోబర్.25/ అక్షరం న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులకు రావాల్సిన సుమారు 50 కోట్ల నిధుల విషయంలో మొండిచేయి చూపుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్పీ వరకు రెండున్నర ఏండ్ల నుండి టీఏలు, డీఏలు, సరెండర్ లివ్స్, పీఆర్సీ, ఏరియర్స్, జీపిఎస్ తో పాటు కొత్త పీఆర్సీ రావాల్సి ఉందని ఒక్కొకరికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల పైగా సుమారు రూ.5 కోట్ల రూపాయల వరకు దాదాపు 1,600 మందికి పైగా పోలీసులకు రావాల్సి ఉందని, గత ప్రభుత్వం బకాయిలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రభుత్వం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు రావాల్సిన బకాయిలు ఇప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీసులకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, తుంపూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సేవభారతి ఆధ్వర్యంలో ఉచిత బోధన

నవంబర్ 1నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బోధన




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్:**

సేవభారతి ఆధ్వర్యంలో నవంబర్1 నుంచి10వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా బోధన (ట్యూషన్) ప్రారంభిస్తున్నట్లుగా సేవా భారతి నిర్వాహకులు శుక్రవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని ప్రతి ఒక్క బస్తీలలో ఒక సెంటర్ ఏర్పాటు చేసి ఆ బస్తీలో పరిధిలో ఉన్న 1 నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అనుభవం ఉన్న వాలంటీర్లతో బోధన చేయించి విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి ,మెరుగైన ర్యాంకుల సాధన కోసం వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారు భవిష్యత్తుకు బాట వేసేందుకు సేవా భారతి కృషి చేస్తుందన్నారు. కావున సేవా భారతిలో సేవ చేయాలనుకునే వాలంటీర్లు బస్తీల వారిగా వారి ఇంటి వద్ద కానీ స్థానిక సెంటర్ వద్ద కానీ రోజుకు 2 గంటలు పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెప్పినవారికి నెలకి రూ.1500/- రూపాయల చొప్పున గౌరవ వేతనం వాలంటీర్లకు ఇవ్వనున్నామని తెలిపారు. వాలంటరీగా ఆసక్తి కలవారు ,ఈ కింది నెంబర్లను సంప్రదించాల్సిందిగా సేవా భారతి ఆర్గనైజేషన్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవభారతి ప్రెసిడెంట్ సరంజన్ అగర్వాల్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పాతూరి విఠల్, ఇన్చార్జి వీరబ్రహ్మం పాల్గొన్నారు. ఆసక్తి కలవారు 9603172173,9396939495 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

# బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా మంజూరు

**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 25(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన భూనాద్రి వెంకటస్వామి భార్య లక్ష్మి గత ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించింది. ఆమె బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉంది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబానికి హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో తెలంగాణ భవన్ ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ లీగల్ అడ్వకేట్ సోమా భరత్, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కీర్తి రెడ్డి వాసుదేవరెడ్డి రూ .2 లక్షల పార్టీ ప్రమాద బీమా మంజూరు పత్రాన్ని అందజేశారు. భీమా చెక్కను రానున్న 30 రోజుల్లో అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యకర్తలకు అండగా కెసిఆర్ వెన్నంటే ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ కండె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి ఆశ్రమానికి మైకు వితరణగా అందించిన సింగరేణి అధికారులు




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/అక్షరం న్యూస్**

కొత్తగూడెం పట్టణ బస్టాండ్ సమీపంలో ప్రజా కవి జయరాజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న, సింగరేణి సాహితీ, సాంస్కృతిక, వికాస, యోగ కేంద్రం (ప్రకృతి ఆశ్రమానికి) సింగరేణి అధికారులు హ్యాండ్ మైక్ ను ఆశ్రమ కో-ఆర్డినేటర్ సుగుణ రావుకి అందజేశారు. మైక్ సెట్ వితరణ చేసిన వారిలో జియాలజీ డివైజియం ఎం.చంద్రమౌళి, డ్రిల్లింగ్ డిప్యూటీ జిఎం డి.గోవర్ధన్ రావు, జియాలజీ డిప్యూటీ జిఎం బి.వీర్రాజు, జియాలజీ డిప్యూటీ జిఎం ఎస్.శ్రీనివాస్, ఎక్స్ప్లోరేషన్ సూపర్డెంట్ వి.సుమన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమం ద్వారా జరుగుతున్న సేవలను తెలుసుకొని, ఆశ్రమ సభ్యులను, నిర్వాహకులను అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 25/అక్షరంన్యూస్:**

ప్రమాదవశాత్తువిద్యుత్ షా క్ తగిలి ఓవ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది ఎల్లారెడ్డి పట్టణఎస్ఐ బొ జ్జమహేష్ తెలిపిన వివరాల ప్రకారంఎల్లారె డ్డి మండలకేంద్రంలోని ఆజామాబాద్ గ్రా మంలో వరిపంట కొయ్యటానికి హార్వెస్టర్ మిషన్ కు హెల్పర్ గాకర్ణాటకనుండి యువ రాజ్ అనేవ్యక్తి నాలుగురోజుల క్రితం వచ్చా డు 24వ తేదీనాడుఅజామాబాద్ గ్రామాని కి చెందిన తౌరియానాయక్ పొలంలో వరి పొలాన్ని కోయడానికి హార్వెస్టర్ మిషన్ పై వెళ్తున్న యువరాజుకు ప్రమాదవశాత్తు క రెంటు వైర్లుతగలడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడేమృతిచెందాడు మృతుడిభా ర్యలక్ష్మి ఫిర్యాదుమేరకుకేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు

# తాతా రంగారావు మృతి పట్ల మాజీ ఎంపి నామ సంతాపం..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)**



వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు తాతా రంగారావు మృతి పట్ల ఖమ్మం బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత మరియు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. రంగారావు కుటుంబ సభ్యులతో నామ చరవాణి ద్వారా మాట్లాడి, రంగారావు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని చెప్పారు. రంగారావు మూడు దశాబ్దాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో సేవలందించి, తాటిపూడి సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, వైరా విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా అనేక సేవలందించారన్నారు. ఆయన కృషి, ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన విధానం నామ ప్రశంసించారు. తాతా రంగారావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా తాతా రంగారావు తో వున్నా అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాతా రంగారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 25:**



మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇంగోళ్ల హెమేందర్ సతీమణి విమల (40) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శుక్రవారం విమల మృతదేహాన్ని సందర్శించి పూల మాలలతో నివాళు లర్పించారు.రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పోకల శ్రీనివాస్, కాసర్ల లక్ష్మయ్య, కుర్తాల భాస్కర్, గ్యార నాగరాజు, పులి కార్తిక్, చింత నరేష్, మేడిపల్లి నరేష్, గ్యార నాగరాజు, దొరగొల్ల గట్టయ్య, కొత్తపల్లి కిరణ్, నర్సింగరావు, జోగు శ్రీధర్, బెజుగం కృష్ణ, తదితరులు ఉన్నారు

# గిరిజన రైతులను మోసం చేస్తున్న దళారులు

## పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలను వెంటనే తెరవాలి సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేష్ నాయక్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్**



పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలను ప్రభుత్వం వెంటనే తెరవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ కోరారు. లక్ష్మీదేవి పల్లి లో జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ జిల్లా కావడంతో ఇక్కడ ఎక్కువగా గిరిజన ప్రజలు నిరక్షరాసులు ఉంటారని, వారు కష్టపడి పండించిన పత్తి పంటను గ్రామాల్లో మరి ముఖ్యంగా సుజాతనగర్ మండలం, జూలూరుపాడు మండల కేంద్రాలలో ప్రవేట్ వ్యక్తులు కౌంటర్లు ఏర్పాటు చేసుకొని అమాయక గిరిజన ప్రజలను మీ పత్తికి ఎక్కువ ధర కల్పిస్తామని నమ్మబలికి, వారి కౌంటర్ వద్ద కాటా అయిన తర్వాత పత్తి బాగోలేదని, ధరను తగ్గిస్తూ గిరిజన రైతును మోసం చేస్తున్నా... సంబంధిత అధికారులు ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో వెలసిన పత్తి కౌంటర్లపై చర్యలు తీసుకొని రైతులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సిసిఐ కేంద్రాలు లేకపోవడం వలన కార్పొరేట్ వ్యవస్థలు విచ్చలవిడిగా గ్రామాలలో పత్తి కౌంటర్లు ఏర్పాటు చేసుకొని తక్కువ ధరలకి విక్రయిస్తున్నారని ,అలా విక్రయించడం వల్ల ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర రాక రైతు అప్పులపాలై ఆత్మహత్యకు కరణమవుతున్నారని, కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న పత్తి కౌంటర్లను ఎత్తివేసి దళారీ వ్యవస్థను లేకుండా చేయాలని అన్నారు. ప్రభుత్వ పత్తికి 12,000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు . లేనియెడల ఆందోళన కార్యక్రమాలకు సిద్ధేమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, బోడ శీను నాయక్, బోడ గణేష్ నాయక్, బానోతు మంజులాల్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న జన్మదినోత్సవం రోజున సేవా కార్యక్రమాలు చేపట్టండి..

## ఉమ్మడి జిల్లాల్లోని పొంగులేటి అభిమానులకు దయాకర్ రెడ్డి పిలుపు..

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : మన ప్రియతమ నాయకులు... ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఈనెల 28న సోమవారం పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మంజిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని పొంగులేటి అభిమానులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు, అనాథ, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులందరూ ఆయా సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.



# ఖైదీలకు అండర్ ట్రైల్ ప్రిజనర్స్ రివ్యూ కమిటీ ద్వారా సహకారం

## ఖమ్మం జిల్లా జైలును సందర్శించిన లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి

## ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుంది :గొల్లపూడి భానుమతి




**ఖమ్మం జిల్లా/ అక్టోబర్.25/ అక్షరం లీగల్ న్యూస్**

ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గొల్లపూడి భానుమతి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం...తొలిసారి ఖమ్మం జిల్లా జైలు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి సందేహాలకు తగిన సలహాలను సూచనలను చేసి వారికి న్యాయ చైతన్యం కల్పించారు. ఈసందర్భంగా భానుమతి మాట్లాడుతూ ఎవరైనా అర్హులైన విచారణ ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీని తగు జమానతులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టలేనట్లయితే అట్టివారికి అండర్ ట్రైల్ ప్రిజనర్స్ రివ్యూ కమిటీ ద్వారా తగు సహాయ సహకారాలను అందింప చేస్తామని, అదే విధంగా విచారణ ఖైదీలు తమ తమకేసులలో న్యాయవాదిని నియమించుకొనే స్తోమత లేని వారికి న్యాయ సేవధికార సంస్థ ద్వారా ప్రభుత్వ న్యాయవాదిని నియమింప చేస్తామని, ఈ విధంగా విచారణ ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టపల్లి నిరంజన్ రావు, ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ. శ్రీధర్, జైలరు జి లక్ష్మీనారాయణ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 25**

: విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎస్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించి అనం తరం పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంను డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్. శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లతో పాటు పీజు రియంబర్స్కు చెందిన సుమారు రూ.8300 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని, స్కాలర్షిప్లతో సంబంధం లేకుండా ఉన్నత చదువుల కోసం విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఐ మండల నాయకులు కందుకూరు వంశీతేజ, గొడుగు రమేష్, అక్షిత్, కనకరాజు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ కు మాజీ ఎంపీ నామ ఖండన...

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)**

చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మాజీ మున్సిపల్ చైర్మన్ ను మర్యాదపూ ర్వకంగా కలిసిన వెల్లుట్లయువగర్జన సంఘ సభ్యులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 25/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నివెల్లుట్ల గ్రామయువగర్జనసంఘసభ్యులు శుక్రవారంఎల్లారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణను మ ర్యాద పూర్వకంగాకలిసిశాలువాతో సత్క రించారుయువజనసంఘసభ్యులు గ్రామం లోకమ్యూనిటీ హాల్ కావాలని యువజన సంఘసభ్యులుకోరగా సానుకూలంగా స్పం దించినమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుము లసత్యనారాయణఈవిషయాన్నిఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి కమిటీహాల్ నిర్మాణానికి కృషిచేస్తానని హామీఇచ్చారు ఈ సందర్భంగాయువగర్జన సంఘసభ్య లుమాట్లాడుతూఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గఅబివృద్ధికి ఎంతోకృషి చేస్తు న్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన వెన్నంటే ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రతి పాదిత అభ్యర్థులగెలుపుకోసం కృషి చేస్తా మని తెలిపారుఈకార్యక్రమంలో యువగ ర్జన సభ్యులు పసులాది శ్రీనుమదురి గం గారాంఎర్రోళ్లసాయిలుఎర్రోళ్ల ప్రశాంత్ చిరం జీవులు నాగరాజు మదురిసాయన్న బాబు తదితరులు పాల్గొన్నారు

## ధర్మ యుద్ధ మహాసభకు తరలి వెళ్లిన మిట్టపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు...



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కేంద్రంగా జరిగిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు మిట్టపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోదుగు బలరాం నాయకులు మేడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల మహాత్ముడు అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని ఏబిసిడి వర్గీకరణతో మాదిగలకు తగు న్యాయం జరుగుతుందని ఈరోజు జరిగే ధర్మ యుద్ధ మహాసభ తో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి మాదిగలకు తగు న్యాయం చేయాలని ఈ యొక్క మహాసభ విజయవంతం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాంబాబు, వెంకీ, శివ ,నరేష్, నాగేశ్వరరావు, నవీన్ ,అనిల్ ,బలరాం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) అక్టోబర్ 25:

జిల్లాలోని లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరిఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్ మరియు బాత్రూంలను, తరగతి గదులు ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ..వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సురక్షిత మంచి నీళ్ళు వస్తున్నాయా అని వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. మీరు బాగా చదువుకోవాలని విద్యార్థినులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరిభరోసా కల్పించారు. కూరగాయలు, పప్పులు, బియ్యం శుభ్రంగా ఉంచాలని మన ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం శుచి అయిన పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి మౌలికవసతులు కల్పించేవరకు విశ్రమించను

- రూ.29 లక్షల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన
- రూ.20లక్షలతో నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- ముర్రేడు వాగుపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ముంపు సమస్యకు పరిష్కారం

**ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**





భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్: లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ.29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్ల నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల వ్యంతో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతి కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఇజిఎస్, డిఎమ్ఎఫ్టి, ఎస్డిఎఫ్ తదితర నిధులతో గడిచిన పదకొండు నెలలకాలంలో కోట్లాది రూపాయల వ్యంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. నూతనంగా శ్రీనగర్ గ్రామ పంచాయతీకి నిర్మించిన కార్యాలయంతో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె .వి ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతి రాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఏఈ శివలాల్ నాయకులు, ఇరిగేషన్ ఏఈ వెంకటస్వామి, ఎస్ కె సాబీర్ పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్ చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, అన్వర్ పాషా, కోళ్లు పద్మ, జగన్, కళ్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, రత్నకుమారి, బలరాం నాయక్, అర్జునరావు, బోళ్ల లక్ష్మ రెడ్డి, బైకాని కృష్ణ, పూర్ణచందర్ రావు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పెన్షన్లో కోత విధించకండి.....

**విశ్రాంత పోలీసు అధికారుల సంఘం**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

విశ్రాంత పోలీసు అధికారుల పెన్షన్ లో ప్రభుత్వం కమ్యూటెడ్ పోర్షన్ ను మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభావితులు తెలంగాణ హైకోర్టుకు వెళ్లినందున రిట్ పిటిషన్ నెంబర్ 27058/24 ప్రకారం రికవరీని నిలిపివేయాలని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినందున పెన్షన్ లో కమ్యూటెడ్ పోర్షన్ మినహాయింపును నిలిపివేయాలని ఖమ్మం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ, కోశాధికారి కర్నాటి సోమయ్య, జయకర్ బాబు మరియు రిటైర్డ్ ఎస్పీ టి జనార్ధన్ లు డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీని శు క్రవారం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. డిడి మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులను అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జంట పట్టణాల అభివృద్ధికి 'కుడ'

- కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలిపి 'కుడ' ఏర్పాటు
- ఎమ్మెల్యే కూనంనేని విజ్ఞప్తితో సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం... జీవో జారీ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.25/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీ అయింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ'ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం..




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 26 (అక్షరంన్యూస్)

ఉద్యోగ సాధనలో విద్యతోపాటు కమ్యూనికేషన్%సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ %ఽ% సాఫ్ట్ స్కిల్స్ పై కూడా పట్టు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్మెంట్స్ పొందగలరని వారు తెలిపారు.గత ఐదు రోజులుగా విద్యార్థులకు "ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్" పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్, రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, సెల్ఫ్ ఇంట్రోడక్షన్ మరియు ఇంటర్వ్యూస్కిల్స్ పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో, క్లైంట్స్తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని వారు తెలిపారు.వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ కల్పించామని, తద్వారా తమ విద్యార్థులలోని ఇన్ఫిరియారిటీ ని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. గ్రూప్ గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాన్ని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్థులచే ప్రెజెంటేషన్ ఇప్పంచామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్ను వారు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" యన్. శ్రీనివాసరావు, డా" కె. అమిత్ బంధాజ్, డా" జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా రావుల నాని



ములుగు/నూగూరువెంకటాపురం/అక్టోబర్ 25/ అక్షరం న్యూస్:-

వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రావుల నానిని నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్,దాసరి సుధాకర్ ల చేతుల మీదుగా రావుల నాని శుక్రవారం నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ..నాపై నమ్మ కంతో గురుతర బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తనకు పదవి దక్కడానికి కృషిచేసిన కాంగ్రెస్ నాయ కులు టి.పి.సి.సి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,సీనియర్ నాయకులు మన్యం సునీల్ బాబు,కిరణ్ వర్మ, బాలసాని వేణు,చిట్టి మల్ల దైవసహాయం, పిఏసి ఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు,ములుగు జిల్లా బి బ్లాక్ అద్యక్షులు సాంబశివరావు,తదిత రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దాసరి పద్మ సేవలు చిరస్మరణీయం...

**మండల విద్యాశాఖాధికారి ఎన్.దామోదర్ ప్రసాద్**

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ప్రముఖ సంఘ సేవకురాలు, సినీ నిర్మాత దాసరి పద్మ సేవలు చిరస్మరణీయమని తల్లాడ మండల విద్యాశాఖాధికారి ఎన్.దామోదర్ ప్రసాద్ కొనియాడారు. తల్లాడ మండలం అన్నారుగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం దాసరి పద్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ నిర్మాతగా దాసరి పద్మ తమకు వచ్చిన ఆదాయంతో నిరుపేద యువతులకు సామూహిక వివాహాలు జరిపించి స్వయం ఉపాధి కల్పించడం, ప్రకృతి




వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ఇతోధికంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.దాసరి పద్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో గుమ్మా నరేష్ అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో కళా వేదికను నిర్మించడం, మొక్కలు నాటడం విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కెవి), అధ్యక్షుడు గుమ్మా నరేష్,దుగ్గిదేవర అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఖమ్మం ఐడిఓసిలో మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఖమ్మం ఐడిఓసిలో మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి .... ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎంపీపీయస్ పాఠశాలలో ఆత్మీయ సభ నిర్వహణ



మద్నూర్ / అక్టోబర్ 25 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీపీయస్ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆత్మీయ సభ నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున ఆత్మీయ సభలో పాఠశాలలో విద్యను అందించి విద్యార్థులకు పాఠ్య పుస్తక జ్ఞానం ద్వారా విద్యార్థులకు బేసిక్ పూనాది వేసి బదిలి భాగంగా వెళ్లిన లక్ష్మి, అంజు బాయి, జ్యోతి వాగ్మారె కు తోటి ఉపాధ్యాయునీయులు విద్యార్థులు శాలువా, పుష్పగుచ్చం అందించి వారి యొక్క సేవాలను కొనియాడారు. బదిలి భాగంగా ఇద్దరు ఇతర పాఠశాలకు, ఇంకొక ఆమె జ్యోతి వాగ్మారెకు ప్రమోషన్ రావడం తో పాఠశాల నుండి ట్రాన్స్ఫర్లు కావడం జరిగింది. ఇదే పాఠశాలలో వీరి యొక్క స్థానాలలో నూతన డియస్సి ద్వారా ఇద్దరు టీచర్లు స్వాతి, సౌమ్య, మరో పాఠశాల నుండి బదిలి భాగంగా సరస్వతి ఎంపీపీయస్ పాఠశాలకు రావడం జరిగిందని హెడ్ మాస్టర్ పిరమ్మా టీచర్ తెలిపారు. నూతన టీచర్లకు కూడా పాఠశాలలో శాలువా, పుష్పగుచ్చం అందించి వారికి అభినందించడం జరిగింది. బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయురాలు జ్యోతి వాగ్మారె , లక్ష్మి, అంజు బాయి విద్యార్థులకు, నోట్ బుక్స్, పెన్నులు అందించడం జరిగింది. ఆత్మీయ సభలో హెడ్ మాస్టర్ పిరమ్మా టీచర్ కు తోటి ఊధ్యాయురాలు శాలువా తో సన్మానం చేశారు. జ్యోతి వాగ్మారె మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడు కూడా క్రమ శిక్షణ తో కూడిన విద్యను ఆస్వాదించాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఇష్టం, ఏకగ్రత్త తో పాఠాలను బోర్డు సార్ వైపు చూసి వినాలని కోరారు. మంచిగా చదివి తమ యొక్క తల్లిదండ్రుల యొక్క పేరు ప్రాక్యతాను సాధించాలని కోరారు. మేము కూడా చిన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యా నేర్చుకొని ఉపాధ్యాయులు యొక్క ఆదేశాలు వారు కల్పించిన పాఠ్య పుస్తక జ్ఞానం తో డియస్సి ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కుటుంబలతో సుఖ సంతోషాలతో ఉన్నామని తెలిపారు. మీరు కూడా పాఠశాలలో పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని టీచర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు, పోలీస్ తదితర ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు సాధించి గ్రామంలో ఆదర్శంగా ఏర్పడాలని కోరారు.

## ఖమ్మం కమిషనరేట్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ.... పోలీస్ కమిషనర్



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఖమ్మం కమిషనరేట్లో అందుబాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ.. శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మాహబుబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో వుండేవిధంగా నగరంలోని జూబ్లీ పురా, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా వున్న ప్రభుత్వ భవనంలో (%ూశ్రీూ ఖూ=ూ శీటటఱఎవ%) ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇకపై ఈ నాలుగు జిల్లాలకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు. హత్య, మానభంగం, దోపిడీ కేసుల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దర్యాప్తులో అతి ముఖ్యమైన అంశమని, ఇలాంటి కేసుల్లో వైద్యాధికారి శవాన్ని పరీక్షించి, కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో వరంగల్ జిల్లా ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపి వాటిని పరీక్షించేవారని, ఇప్పుడు ఖమ్మం ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డిజిటల్ పంట సర్వేలో ఏఈఓ ల అవస్థలు..



డిజిటల్ పంట సర్వేలో మహిళా ఏఈఓ లకు భద్రత ఏది??

అరకొర సిబ్బందితో పకడ్బందీగా డిజిటల్ పంట సర్వే సాధ్యమేనా??

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

బుధవారం వ్యవసాయ శాఖ కమిషనరేట్ లో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్య జరిగిన శాంతియుత ఒప్పందాల లో భాగంగా ఏఈఓ లపై ఉన్న సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేస్తామని అలాగే మూడు రోజుల తర్వాత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఉన్నతాధికారులకు హామీ ఇచ్చిన విధంగానే గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ పంట సర్వేలు చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు... ఖమ్మం జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులందరూ గత రెండు రోజులుగా డిజిటల్ క్రాఫ్ట్ సర్వేలో పాల్గొనడం జరుగుతుంది. ఈ సర్వేలో భాగంగా ఫీల్డ్ లో చాలా రకాల సమస్యలతో. ఏఈఓ ఎస్ చాలా ఇబ్బంది పడుతున్నారు.నెట్వర్క్ సమస్యలు, ఫోన్లు చార్జింగ్ ఆగికపోవటం,

ఫీల్డ్ వరకు వెళ్ళాక యాప్ ఓపెన్ కాకపోవటం, విలేజ్ డేటా డౌన్లోడ్ కాకపోవడం, ఒక సర్వే నెంబర్ దగ్గర వేరే రైతు వివరాలు చూపించటం, పంట వివరాలని నమోదు చేసి ఫోటో తీసిన తర్వాత సబ్మిట్ అవ్వటానికి చాలా సమయం పట్టడం, చివరికి పొలం దగ్గరికి వెళ్లిన తర్వాత లొకేషన్ ఇంకా చాలా దూరం ఉందని యాప్ లో చూపించడం, వెళ్లిన పొలం దగ్గరికి మళ్లీ మళ్లీ వెళ్లవలసిన రావడం, యాప్ లోకి చూపించిన రైతుల వివరాలకి ఫీల్డ్ లో రైతుల ఇది మా పొలం కాదని చెప్పడం, పొలాలకు వెళ్లే దారులు సరిగా లేక కిలోమీటర్ల మేర దూరం నడిచి వెళ్ళటం కరెంటు

తీగలు ,పాములు, వాగులు దాటడం ఇలా చాలా రకాల సమస్యలు ఎదురవుతున్నాయి రైతులు ఎవరు పక్కన రాకపోవడం పొలాలను గుర్తించడంలో సమస్యలు బేసిక్ సర్వేనెంబర్ లోని సబ్ సర్వే నెంబర్లు చూపించకపోవడం, దీనికి తోడు ఇతర రకాల డిపార్ట్మెంట్ పనులతో చాలా పని ఒత్తిడిని ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఫీల్డ్ లోని సమస్యలను పై అధికారులందరూ అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులందరూ కోరుకుంటున్నారు.

## విద్యార్థులకు బెల్ట్ లు ఐడి కార్డులు పంపిణీ



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పెద్ద కొమిర మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు ఐడి కార్డులు తన సొంత కత్తులతో పంపిణీ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంధి సంపత్ రెడ్డి ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు త్వరలోనే మరిన్ని వస్తువులు ప్రజెంటేషన్ చేస్తారని విద్యార్థులు అందరూ పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తూ నేను కూడా ఇదే పాఠశాలలో చదివానని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎంఈఓ వై రమేష్ కాంప్లెక్స్ హెచ్ఎం వి పద్మ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సేనవేన సరోజన జక్కుల పద్మ ఐలవేన శ్రీలత పాఠశాల హెచ్ఎం రాంప్రకాష్ ఉపాధ్యాయులు టి సురేష్ ఆర్ కృష్ణ కుమార్ ఎన్ సత్యనారాయణ కే శంకరమ్మ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ...



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్, స్టాల్స్ లను సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ, జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు. జిల్లాలోని జాఫర్ బావి, ఖమ్మం ఖిల్లా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్, బోటింగ్,నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు.

వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను, ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితకుటుంబాలకుఆర్థికసహాయంఅందజేత



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకురుమ సాయిబాబా

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 25/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని బిక్కనూర్ గ్రామానికిచెందిన రహీమా బే గంఇల్లుఇటీవల కురిసిన భారీవర్షాలకు కూ లిపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు కురుమసాయిబాబా ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీ సుకెళ్లారు శు క్రవారంఎమ్మెల్యే ఆదేశాలమే రకు ఆయన కూలిన ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అంద జేశారు ప్రభుత్వంద్వారా ఆర్థిక సహాయం తోపాటుడబల్ బెడ్ రూమ్ఇల్లు మంజూరు చేసే విధంగాఎమ్మెల్యే హామీఇచ్చినట్లు ఆ యన తెలిపారుఅనంతరంఅ నారోగ్యంతో బాధపడుతున్నఅదేగ్రామానికిచెందిన కురు మగోపాల్ గతరెండునెలలక్రితంరోడ్డుప్రమా దంలో గాయపడగా అతని ఇంటికి వెళ్లి ఆ రోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆయనకు ఆ ర్థిక సాయం అందజేశారుఈకార్యక్రమంలో అయనవెంటకాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు మహేష్ కాంగ్రెస్ పార్టీమండలమహిళా అ ధ్యక్షురాలు వాసవిగౌడ్ సీనియర్ నాయకు డు సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు

## బోడెపూడి రాజా జిల్లా కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు సందర్భంగా బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం..



తల సేమియా పిల్లల కోసం రక్తదాన%శీ%, అన్నదాన%శీ...

%ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో గురువారం బోడెపూడి రాజా పుట్టినరోజు తో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదాన శిబిరం, 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు దీనికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మరియు ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి మరియు బోడెపుడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడేపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలను ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## బజాజ్ ఫైనాన్స్ ఆఫీస్ వారి దౌర్జన్యం...

### కస్టమర్ తో దురుసుగా మాట్లాడుతూ అసభ్యంగా ప్రవర్తించిన ఫైనాన్స్ ప్రొఫెషనల్ ఎస్కే మీరా..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్నటువంటి బజాజ్ ఫైనాన్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీసుకుఒక ప్రముఖ వ్యక్తి వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని గురించి అడుగుతున్న సందర్భంలో అక్కడ పనిచేస్తున్న బజాజ్ ఫైనాన్స్ ప్రొఫెషనల్ లోన్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎస్.కె మీర చాలా దురుసుగా అహంకారంగా అవమానపరిచేటట్టుగా ప్రవర్తించాడు . ఆఫీసుకు వెళితే సావదానంగా విని ప్రతిస్పందించాల్సినటువంటి ఎగ్జిక్యూటివ్ దానికి భిన్నంగా తన ఇష్టాసారంగా భీభత్సంగా ఒక వీధి రౌడీ లాగా పోదాం పా పోలీస్ స్టేషన్ కి చూసుకుందాం మీ లెక్కెంత మీరంతా మీరేం చేస్తారో చేసుకోండి తదితర మాటలతో నానా రభస చేశాడు . లోన్ విషయంలో అక్కడ ఉన్నటువంటి సిబ్బంది తప్పుగా చేయటం వల్ల ఆ వ్యక్తికి లోను క్లియర్ కాకుండా 40000 రూపాయలు పెండింగ్ ఉండటంతో దానికి వడ్డీతో సహా ఒక రెండు మూడు నెలల నుంచి కట్ట వలసిందిగా అని మెసేజ్లు రూపంలో రావటం వల్ల ఆ వ్యక్తి అప్రమత్తమై నేను మొత్తం లోనుని క్లియర్ చేశాను కదా ? మళ్లీ ఈ మెసేజ్ ఎట్లా వచ్చింది అని అడగగా దానికి సమాధానం చెప్పాల్సింది పోయి నాకు సంబంధం లేదు మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి నేను మీకు లోన్ శాంక్షన్ చేయలేదు అసలు మీరు ఎవరో నాకు తెలియదు అని అన్నారు . ఇక చేసేది ఏమీ లేక ఆ వ్యక్తి డయల్ 100 కు ఫోన్ చేసి తనకు జరిగినటువంటి అవమానాన్ని చెప్పారు . అదే విధంగా మీడియా కి కూడా సమాచారాన్ని అందించాడు . సమాచారం తెలుసుకున్న పోలీసులు మీడియా ప్రతినిధులు కెమెరామాన్లు అందరూ వచ్చి సదరు వ్యక్తి తో మాట్లాడగా మొదట దుందుర్సగా ఉండి తరువాత తెలుసుకొని మీడియా పోలీసులని కొంచెం తగ్గి అయిందేదో అయింది అని క్షమించండి అని చెప్పాడు . కాబట్టి ఇటువంటి ఆఫీసులు ప్రజల యొక్క లోను విషయాలను వారు సరిగా సమాధానం చెప్పకుండా దౌర్జన్యం చేసి నానా విధాలుగా బాధ పెడుతున్నారు . కస్టమర్ ని గౌరవించాల్సింది పోయి అవమానించి భయపెట్టి వీరు డ్యూటీని నిర్వర్తిస్తున్నారు . ఒక ఇది ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది . కాబట్టి మీడియా పోలీసులకి తెలియజేశారు . అదే ఒక సాధారణ వ్యక్తికి జరిగితే వారికి ఎవరూ తెలియదు కాబట్టి మీరు ఏమైనా చేస్తారు అనే భావన కలుగుతున్నది . ఆ ఆఫీసులో అసలు వాళ్లు ఆఫీసు వాళ్ళు లాగా లేరు వాళ్లు రౌడీ లాగా ఉన్నారు . కాబట్టి బజాజ్ ఫైనాన్స్ ఆఫీసు పనితీరు చాలా దారుణంగా ఉన్నది . ఇది ఈ విషయము ఒక ప్రముఖ వ్యక్తికి జరిగింది . కాబట్టి బయటపడ్డది .మరి తెలియకుండా ఎంతమందికి ఈ విధమైనటువంటి అవమానాలు చిత్కారాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయో తెలియదు కాబట్టి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరు . ప్రభుత్వము కూడా ప్రైవేటు ఫైనాన్స్ ఆఫీసులు దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు .

## రేవెల్లి అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 25 (అక్షరం న్యూస్ )

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలము లోని రెవెల్లి లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల్ స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావ్,ఎంపీడీఓ వేణుగోపాల్ రావు సీడీపీఓ ఎం కస్తూరి,ఏ సీడీపీవో నర్సింగరాణి,కార్యదర్శి గంగ జమున, అంగన్వాడీ టీచర్ పద్మ,ఏఎన్ఎమ్ లక్ష్మి,ఆశ తల్లులు అటెండ్ అయ్యారు. ఈ కార్యక్రమం లో గర్భిణీ బాలింత లు పిల్లలు తీసుకునే పోషకహారం గురించి చెప్పారు. పిల్లల పోషణ స్థాయి, కిచెన్ గార్డెన్ ఆరోగ్య మహిళా ప్రోగ్రాం మహిళలు వినియోగించుకోవాలని చెప్పినారు.

## పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలు



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో పశువులకు గాలి కుంటివ్యాధి టీకాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఈ సందర్భంగా సుమన్ రెడ్డి మాట్లాడుతూ రైతులంతా పశువులకు గాలికుంటు వ్యాధి తీగలను సకాలంలో వేయించుకోవాలని కోరారు సింగిల్ వింటూ డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ పశు వైద్య సిబ్బంది స్రవంతి గణేష్ నాగోపాలమిత్ర సభ్యులు ప్రవీణ్ మహేష్ ఓదెలు మరియు రైతులు పాల్గొన్నారు

## మీసేవ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ




ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్)

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మీసేవ ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. నవంబర్ 4 న హైదరాబాద్ లోని ఆర్ టీ సి భవన్ నల్లకుంట లో నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐ టీ శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నట్లు, జిల్లాలో ని అందరూ మీసేవ నిర్వాహకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కోరారు. మంత్రి సహకారంతో కమిషన్ పెంపు,ఉచిత ఇంటర్ నెట్,ఉచిత కరెంటు, ఆరోగ్య భద్రత కార్డులు ,ఉచిత స్టేషనరీ తదితర డిమాండ్ లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, సొల్లూరి రాజేందర్, నాగుల మల్లేష్, బంక భూమేష్, తిరుపతి, సత్యనారాయణ,అజయ్, రామగిరి రాజు , రామకృష్ణ,మొభిన్,ఖలీల్, ఖదీర్, నవీన్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు...

## మలేషియాలో రైతు బిడ్డ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల బిజీ బిజీ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 25/ అక్షరం న్యూస్:-

దమ్మపేట మండల వాసి, స్వతహాగా రైతుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మలేషియాలో మూడో రోజు పర్యటనలో భాగంగా బిజీ




బిజీగా గడుపుతున్నారు. ప్రపంచ దేశాలలో పామాయిల్ సాగు అంటే మెరుగైన రీతిలో మలేషియా దేశంలో ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో కూడాఅత్యధిక దిగుబడి సాధించడం కొరకు సాక్షాత్ మంత్రివర్యులు తమ బృందంతో మలేషియా పర్యటనలో బిజీగా ఉన్నారు. పామాయిల్ సాగు యొక్క మెలకువలు అక్కడి స్థితిగతులు అధ్యయనం చేసుకొని ఇక్కడి రైతులను ప్రభావితం చేయడమే ఈ పర్యటన ఒక్క ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పామాయిల్ పై మెరుగైన దిగుబడి, తగిన మద్దతు ధర రావడంతో కాంగ్రెస్ గవర్నమెంట్ పట్లఆనందంగా ఉన్నారు. ఈ పర్యటన పట్ల మండల పామాయిల్ రైతులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వాలు ఇటువంటి పామాయిల్ సాగు మెరుగుకై ఎన్నో పర్యటనలు చేశారని కానీ ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని, ఈసారి వెళ్ళింది సాక్షాత్ తన సొంత పొలంలోనే తానే వ్యవసాయం చేసుకునే వ్యవసాయదారుడు అయిన మంత్రి అవ్వడంతో పూర్తి అవగాహన కలిగి ఉంటారని, అక్కడ పరిస్థితులను చాలా సులభంగా అధ్యయనం చేసుకుంటారని ఈ పర్యటన తాముకు ఎంత ఉపయోగపడుతుందని మండల పామాయిల్ రైతులు తెలియజేస్తున్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి..





- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ...
- పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత..
- ఖమ్మం బౌద్ధ స్థూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది...
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్
- టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్..
- కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో
- జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్...

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 25 (అక్షరంన్యూస్) ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు.

ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణ వేత్తగా తన కెరియర్ ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితః రక్షితః నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలని, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్ నాథ్ లాగా బౌద్ధ స్థూపం అభివృద్ధి కావాలని, అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్య పుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు. డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు. ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలకు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు.

వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్ లు నిర్వహించడం పట్ల కలెక్టర్ ను గవర్నర్ అభినందించారు. ఖమ్మం జిల్లాను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు. జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో యువకులైన కలెక్టర్లు ఉండటం అదృష్టమని, వారి నాయకత్వంలో జిల్లాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అన్నారు.

ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్, బుద్ధ స్తూపం, కిన్నెరసాని, కేటిపిఎస్ మొదలైన అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, రాబోయే కాలంలో గవర్నర్ కు అందుబాటులో ఉన్న సమయంలో మరోసారి జిల్లాలో పర్యటించి వీటిని సందర్శించాలని ఎంపీ కోరారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయ్యేవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామని, అనీమియా కేసులను

గత మూడు సంవత్సరాలుగా ఆరు వంతుల వరకు తగ్గాయని తెలిపారు. డెంగ్యూ కేసుల నివారణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు.

జిల్లా ఖమ్మం ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు దయాగ్నొస్టిక్ హబ్ ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా శాంపిల్స్ కలెక్షన్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్జికల్ క్యాన్సర్ ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.

జిల్లాలో 1512 ప్రభుత్వ పాఠశాలల్లో 1,53,967 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 31 కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన, విద్యార్థులకు అవసరమైన గైడెన్స్ అందించేందుకు జిల్లా అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని అన్నారు.

గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రత్యేక డ్రైవ్ ఖమ్మం జిల్లాలో అమలు చేశామని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే విధంగా క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ, వారు లాభసాటిగా వ్యాపారాలు నడిపించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో 20 వేల మంది మహిళా సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలతో పాల వ్యాపారం చేయించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో మిర్చి సాగు విస్తరణకు, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో మిర్చి చిల్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు ఖమ్మం జిల్లాలో ఉందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయిల్ పామ్ పంట సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం చిన్నారి వినూత్న కార్యక్రమం చేపట్టామని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల వల్ల ఖమ్మం జిల్లా ఇబ్బంది పడిందని, 50 వేల ప్రజలు ప్రభావితం అయ్యారని, 38 వేల పైగా ఎకరాల్లో పంట దెబ్బతిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేసిన కృషి కారణంగా వారం రోజుల్లో వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్దరణ చేశామని, రికార్డు సమయంలో బాధితులకు నష్ట పరిహారం అందించామని అన్నారు. లిపద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ,లి చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని కాపాడతాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి ఆదాయం లభించే విధంగా ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలు పెంచుతున్నామని అన్నారు.

చెట్లు పెంపకానికి ఉపయోగపడే విధంగా హరిత వేతనం పెంచాలని, ఇల్లు ఇప్పించాలని, తాను నాటిన మొక్కలు ఎండిపోకుండా గ్రామాల సిబ్బందితో నీళ్లు పోయించాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు.

లినంది అవార్డు గ్రహీత కవి దేవేంద్ర మాట్లాడుతూ,లి బాల కార్మికులపై రాసిన గీతానికి నంది అవార్డు 2003 సంవత్సరంలో లభించిందని తెలిపారు.

లిసీనియర్ స్టేజ్ ఆర్టిస్ట్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూలి గత 50 సంవత్సరాలుగా కళాకారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని, ఖమ్మం జిల్లాలోని పేద కళాకారుల జాబితా రాష్ట్రానికి పంపామని, వారికి దయచేసి కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న నాటక రంగ సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయాలని , రాష్ట్ర స్థాయిలో పౌరాణిక నాటక పోటీలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

లిజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ,లి 1870 వరద ప్రభావిత కుటుంబాలకు గవర్నర్ అందించిన నిధులతో సహాయం అందించామని అన్నారు. 5600 సీనియర్ సిటిజన్ లకు సంవత్సరంలో 111 గ్రామాల్లో పేషెంట్లకు వైద్య సహాయం అందించామని అన్నారు.

లికాళోజీ అవార్డు గ్రహీత కవి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ,లి న్యాక్ చే దేశంలోనే ఏ౦౦ రేటింగ్ పొందిన కళాశాలలో తాను అధ్యాపకునిగా పని చేస్తున్నానని అన్నారు. ఎమునూరు రాళ్ళపై గవర్నర్ కు కవిత వినిపించారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారిణీ పవిత్రా చారీ, అంతర్జాతీయ సెయిలర్ పి. అఖిల్, స్టేజీ ఆర్టిస్ట్ తాటి కొండల నరసింహా రావు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కవి ప్రసెన్ సాహిత్య, సీనియర్ ఆర్టిస్ట్ ఎన్. రవి, కవి మువ్వా శ్రీనివాస రావు, వ్యాఖ్యాత, తెలుగు టెక్స్ట్ బుక్ రచయిత కన్నెగంటి వెంకటయ్య, కవి, ఫైవెర్ అప్ ఫ్రంట్ అవార్డు గ్రహీత ఇబ్రహీం నిర్గున్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పీసర ప్రభాకరరెడ్డి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఆచార్య ఎస్. మాధవరావు లతో గవర్నర్ కు తాము సంబంధిత రంగాల్లో అందిస్తున్న సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.





